మే 2021 | ₹ 30

చంపక్



సబ్ స్క్రైబ్ చేయడానికి 7093990343 నెంబర్ కు మెసేజ్
చేయండి.లేదా delhipress.in చూడండి.
తదుపరి 'ఇ-సంచిక ఉచితం' గా పొందేందుకు పై నెంబర్ కు మెసేజ్ చేయండి.

HAEMOCAL®

Delicious Taste

SUNCARE
A WHO GMP COMPANY
SURE SAFE SECURE

గ్లూకోజ్ నిండిన ఐరన్ టానిక్

ఆకలి లేకపోవటం | ఎనీమియా (శరీరంలో రక్తం తక్కువగా ఉండటం) | తల తిరగటం | బలహీనత

మీ జీవితాన్ని ఐరన్ & ఫోలిక్ యాసిడ్‌తో రీఛార్జ్ చేసుకోండి. పిల్లల్లో ఎదుగుదల, ప్రెగ్నెన్సీ & రుతుస్రావం సమయంలో ఐరన్ కొరతకు హెమోకాల్ కచ్చితమైన పరిష్కారం. ఇది రక్తంలో ఆర్‌బీసీ సంఖ్యను పెంచి బలహీనత & అలసట లేకుండా చేస్తుంది. గ్లూకోజ్ నిండిన దీని ఆరెంజ్ ఫ్లేవర్ అత్యంత రుచికరంగా ఉంటుంది.

STOMAFIT®

లిక్విడ్ & ట్యాబ్లెట్స్

మీ పొట్టను ఫిట్‌గా & ఆరోగ్యంగా ఉంచుతుంది.

హైపర్ ఎసిడిటీ, హార్ట్‌బర్న్, వికారం, డయేరియా, మలబద్ధకం, తేన్పులు, అజీర్తి, జీర్ణ సంబంధిత గుండె నొప్పి, ఇలాంటి లక్షణాలతో పొట్టలో అసౌకర్యంగా ఉన్నప్పుడు వాడండి.

మెంథాల్ & థైమోల్‌ల సుగుణాలతో నిండినవి.

SCAN TO BUY HAEMOCAL

Please contact for more information:

SUNCARE FORMULATIONS PVT. LTD.

Ph.: 8447977889/ 999, 011-46108735, Mail: info@stomafit.com

Available on all major Online Pharmacies

SCAN TO BUY STOMAFIT

చంపక్

మే 2021 సంచిక - 263

వ్యవస్థాపకులు
విశ్వనాథ్
1917 - 2002



కథలు

అడవిలో ఎన్నికలు	4
ప్రియమైన నర్సు	12
ఫ్యాన్ల అభిమాని	21
సహాయం	33
ప్రశాంత మహారాణి	43

ముఖ చిత్రం

సెలవులు ఎలా గడుపుతున్నారు? ఆందోళన చెందకండి, కొన్ని ఆకర్షణీయమైన యాక్టివిటీలు ఈ సంచికలో ఉన్నాయి. వాటితో వేసవిని ఎదుర్కొని ఎంజాయ్ చేయండి.

మనో వికాస శీర్షికలు

17 పజిల్స్ కేవలం మీ కోసమే

అందమైన రంగులు నింపండి	8
దారి చూపండి	9
ష్...నవ్వొద్దు...హ...హ్హా..హ్హా...	10
ఏమిటో చెప్పండి	18
పదాలు వెతకండి	19
లాజిక్ - మ్యాజిక్	20
చుక్కలు కలపండి	26
వరుస క్రమం	27
స్మార్ట్	30
బొమ్మను పూర్తి చేయండి	32
సమ్మర్ మానియా	40
రంగుల ఆకృతులు	41
తేడాలు గుర్తించండి	42
దాగి ఉన్న వస్తువులను వెతకండి	47

చిత్ర కథలు

డమరూ - బ్యాంక్ అకౌంటు	11
చీకూ	24
తాతగారు - అంతర్జాతీయ నర్సుల దినోత్సవం	38

వినోదం విజ్ఞానం

ఆసక్తికర విజ్ఞానం	17
మ్యాంగో పాప్సికల్	28
చిన్నారి కలంతో	48

ఎడిటర్ & పబ్లిషర్ ● పరేష్ నాథ్

CHAMPAK TELUGU, MAY 2021

ప్రధాన సంపాదకీయ కార్యాలయం & వ్యాపార ప్రకటనలు, ప్రచురణ కార్యాలయం : ఢిల్లీ ప్రెస్ భవన్, ఇ-8 ఝండేవాలా స్ట్రీట్, రాణి ఝాన్సీరోడ్, న్యూఢిల్లీ 110 055 ఫోన్ : 23529557 - 62 ఫ్యాక్స్ : 011 -23625020 స్థానిక సంపాదకీయ కార్యాలయం : 122, చెనాయ్ ట్రేడ్ సెంటర్, 116 పార్క్‌లేన్, సికింద్రాబాద్ - 500 003, ఫోన్ నెం. : 27896947,
e -mail : grihshobha.hyderabad@delhipress.biz

ఢిల్లీ ప్రెస్ పత్ర ప్రకాశన్ ప్రైవేట్ లిమిటెడ్ కోసం ప్రచురణ, ముద్రణకర్త పరేష్‌నాథ్ ద్వారా పీఎస్ పీసీ ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్, డీఎల్ఎఫ్ - 50, ఇండస్ట్రియల్ ఏరియా, ఫరీదాబాద్, హర్యాణా - 121003 : ఢిల్లీ ప్రెస్, ఇ-8, జండేవాలా ఎస్టేట్, న్యూఢిల్లీలలో ముద్రణ, ఇ-8 ఝండేవాలా ఎస్టేట్, న్యూఢిల్లీ నుంచి ప్రచురితం. చంపక్‌లో ప్రచురింపబడే కథలు, ఇంకా ఇతర రచనలలోని వ్యక్తుల పేర్లు, ప్రదేశాలు, సంఘటనలు, సంస్థలు కేవలం కల్పితాలు మాత్రమే. ఎవరినీ ఉద్దేశించినవి కావు. చంపక్‌కు పంపే రచనలు హైదరాబాద్ ఆఫీస్‌కు మాత్రమే పంపాలి. చంపక్‌లో ప్రచురణార్థం రచనలు పంపేవారు. తగినన్ని స్టాంపులు అంటించిన సొంత చిరునామా గల కవర్ తప్పనిసరిగా జతపరచాలి. లేని పక్షంలో ప్రచురణకు స్వీకరించినవి తిప్పి పంపడం సాధ్యం కాదు. ఇలాంటి రచనలను జాగ్రత్త చేయడంలోనూ, తిప్పి పంపే విషయంలోనూ ఢిల్లీ ప్రెస్ బాధ్యత వహించదు. ఢిల్లీ ప్రెస్ పత్ర ప్రకాశన్ ప్రైవేట్ లిమిటెడ్ అనుమతి లేనిదే ఇందులో ప్రచురించబడిన రచనలను, బొమ్మలను ఏవిధంగానూ ఉపయోగించడానికి వీలు లేదు. 'చీకూ' శీర్షిక భారత ప్రభుత్వంచే రిజిస్టర్ చేయబడింది.

Editor, Publisher and Printer : PARESH NATH

Printed at PS PC Press Pvt. Limited, DLF-50, Industrial Area, Faridabad, Hariyana-121003, And Delhi Press, E-8, Jhandewala Estate, New Delhi - 110055 And published on behalf of Delhi Press Patra Prakashan PTE Ltd., E-8, Jhandewala Estate, New Delhi - 110055.
www. facebook.com/ChampakMagazine

ధర : కాపీ ఒకటి రూ. 30/-లు
సంవత్సర చందా : 380 రూపాయలు,
2 సంవత్సరాలకు : 720 రూపాయలు.

COPY RIGHT NOTE : THIS COPY IS SOLD ON THE CONDITION THAT JURISDICTION FOR ALL DISPUTES CONCERNING SALE, SUBSCRIPTION AND PUBLISHED MATTER WILL BE IN COURTS/FORUMS/TRIBUNALS AT DELHI

అడవిలో ఎన్నికలు

కథ ● ఆర్తి మండ్లోయి

మధ్య ప్రదేశ్ రాష్ట్రం సాత్పురా పర్వత శ్రేణులలో చంపకవనం ఒక దట్టమైన అడవి. ఈ వనానికి రాజు షేర్‌సింగ్ సింహం. అతడు తన ప్రజలను ఎంతో మంచిగా చూసుకునే గొప్ప రాజు. అతని పరిపాలనలో మాంసాహార, శాకాహార జంతువులు సామరస్యంగా జీవించేది. అడవిలో ప్రతి ఒక్కరికి కావలసినంత ఆహారం, నీళ్లు లభించేవి. ఎవ్వరూ ఏమీ ఫిర్యాదు చేసే వారు కాదు. షేర్‌సింగ్‌ను అందరూ ఇష్టపడేవారు.

అంతా సజావుగా నడుస్తూ ఉంది. ఒక రోజు చందూ ఆవు తన స్నేహితులతో కలిసి నీరు తాగడానికి నది దగ్గరికి వెళ్లాడు. వారిపై ఒక పులి దాడి చేసింది. చందూ, అతని స్నేహితులు ఆ పులి చంపకవనానిది కాకపోవడంతో వారు భయపడి పోయారు. అతడు ఎక్కడి నుంచి వచ్చాడో అతనెవరో ఎవరికీ తెలియదు. పులి దాడిలో చందు గాయపడ్డాడు. కానీ ఎలాగోలా అతడు తప్పించుకున్నాడు.

అడవిలోకి వేరే ప్రాంతం నుంచి ఒక పులి వచ్చిందని షేర్‌సింగ్ రాజుకు ఫిర్యాదు చేయాలని చందూ నిర్ణయించుకున్నాడు. అమాయకమైన జంతువులపై అతడు కారణం లేకుండా దాడి చేసి అడవి నియమాలను ఉల్లంఘిస్తున్నాడు.

ఇతర జంతువులు కూడా చందూ నిర్ణయాన్ని సమర్థించాయి. అవి చందుతో కలిసి ఫిర్యాదు చేయడానికి షేర్‌సింగ్ దగ్గరికి వచ్చాయి. వాళ్లు షేర్‌సింగ్ గుహ దగ్గరికి చేరుకోగానే అక్కడ ముందుగానే డానీ జింక, జంపీ కోతి, గోగో మేక ఉండటం చూసారు. వారిలో దాదాపుగా అందరూ గాయపడిన వారే. కొంతమంది ఆ దుష్ట పులి కారణంగా చనిపోయారు.

షేర్‌సింగ్ బయటకి రాగానే చీకూ కుందేలు అతనికి విషయం మొత్తం చెప్పాడు. పులి జంతువులను బెదిరిస్తోందని, అడవికి కొత్త రాజు కావాలని ప్రయత్నిస్తున్నదని చెప్పాడు. చీకూ

చెప్పినదంతా షేర్‌సింగ్ ఓపికగా విన్నాడు. తర్వాత ఇతర జంతువులు చేసిన ఫిర్యాదులు కూడా విన్నాడు. ఆ తర్వాత అతడు ఆ దుష్ట పులి ఎక్కువగా కనిపించే నదివైపు బయలుదేరాడు. పులి నది దగ్గర ఎక్కడో దాకుని ఉంటుంది. నదిలో నీళ్లు తాగడానికి జంతువులు రాగానే వాటి శబ్దం వింటుంది. తర్వాత వాటిపై దాడి చేసి గాయపరుస్తుంది.

షేర్‌సింగ్ నది దగ్గరికి చేరుకోగానే పులి అతన్ని చూసింది. పొదల లోపలి నుంచి పులి "షేర్‌సింగ్, ఇక నుంచి నేనే ఈ అడవిని పరిపాలిస్తాను. నువ్వు కాదు. నోరు మూసుకుని ఇక్కడి నుంచి వెళ్లిపో. లేకపోతే నేను నీపై దాడి చేస్తాను" అంది.

షేర్‌సింగ్ "ఈ అడవి నా ఇల్లు. అడవిలోని జంతువులను జాగ్రత్తగా చూసుకోవడం నా బాధ్యత. నేను ఎక్కడికీ పోను. నువ్వు నాతో పోట్లాడదలచుకుంటే బయటికి రా. నన్ను ఎదుర్కో" అన్నాడు.

పులి పొదలలో నుంచి షేర్‌సింగ్‌పై దాడి చేసింది. షేర్‌సింగ్ ఆ ఆకస్మిక దాడిని ఊహించలేదు. దాంతో అతడు పట్టుదప్పి కింద పడిపోయాడు. అడవిలోని ఇతర జంతువులు కూడా నదివైపు వచ్చాయి. అవి షేర్‌సింగ్ నేలపై పడిపోవడం చూసి భయపడిపోయాయి. కానీ షేర్‌సింగ్ తిరిగి లేచాడు. తనను గాయపరచిన పులిపై దాడి చేసాడు. పులి తిరిగి షేర్‌సింగ్‌పై దాడి చేయలేదు. కానీ అతని కాళ్లపై కొరికాడు. షేర్‌సింగ్ కాళ్ల నుంచి రక్తం కారడం మొదలైంది. కానీ షేర్‌సింగ్ తన పంజాలతో పులిని వెనుక నుంచి దాడి చేసాడు. యుద్ధం పెరిగే కొద్దీ చీకూ ఆందోళన పెరగసాగింది. అతడు వెంటనే ఎనభై ఏళ్ల వయసు ఉన్న తన నానమ్మ జాలీ ఏనుగు దగ్గరకి వెళ్లాడు. ఆమె గ్రూప్ లీడర్. అడవిలో ఉన్న

వాళ్లంతా ఆమెను గౌరవిస్తారు. చీకూ ఆమెకు విషయం అంతా చెప్పాడు. దీన్ని ఎలా పరిష్కరించాలో చెప్పమని సలహా అడిగాడు. చీకూ చెప్పినదంతా విని నానమ్మ అతనితో కలిసి నది వద్దకు వచ్చింది. పులి, షేర్‌సింగ్‌లు ఇంకా హోరా హోరీగా పోరాడుతున్నారు. వాళ్లు బాగా గాయపడ్డారు. కానీ ఎవరు అడవికి రాజో ఇంకా నిర్ణయం జరగలేదు.

ఇతర జంతువులు జాలీ నానమ్మ రావడం చూసి పక్కకు జరిగి దారి ఇచ్చాయి. జాలీ నానమ్మ ముందుకు వెళ్లి ఒకసారి గట్టిగా ఘీంకరించింది. అడవిలోని సింహాలు, పులులు, ఏనుగులను పట్టించుకోకపోయినా, ఈ సింహం, పులి మాత్రం కొద్దిసేపు నిశ్శబ్దంగా ఉండిపోయాయి.

అందరూ నిశ్శబ్దంగా ఉన్నప్పుడు జాలీ నానమ్మ "చంపకవనం స్థానికంగా ఉన్న వారికే చెందినది. కాబట్టి ఇక్కడ రాజు ఎవరు ఉండాలన్నది వారే నిర్ణయించాలి. ఈ నిర్ణయం తీసుకోవడానికి రేపు అడవిలో ఎన్నికలు జరుగుతాయి. జంతువులు తమ వాళ్లతో కలిసి ఒక బహిరంగ ప్రదేశంలోకి చేరుకోవాలి. తర్వాత తమకు నచ్చిన అభ్యర్థికి వోటు వేయాలి. ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తాయో వారే రాజు. ఓడిపోయిన అభ్యర్థి ఈ అడవి నుంచి వెళ్లిపోవాలి" అని చెప్పింది. జంతువులు తమ తమ ఇళ్లకు వెళ్లిపోయాయి. మరుసటి రోజు ఉదయం ఒక బహిరంగ స్థలానికి చేరుకున్నాయి.

చీకూ కుందేలు జంపీ కోతి ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేసారు. ఓటింగ్ ప్రక్రియ మొదలై అది

సాయంత్రం వరకు కొనసాగింది. జాలీ నానమ్మ ఈ కార్యక్రమంపై పూర్తిగా ఒక కన్ను వేసి ఉంచింది. దాంతో ఎలాంటి గొడవలు జరగలేదు. సూర్యాస్తమయానికి ముందే ఆమె అందరినీ నేలపై కూర్చోమని చెప్పింది. జంపీ అతని టీమ్‌ను వోట్లను లెక్కించమని చెప్పింది. ఒకటి తర్వాత ఒకటిగా వారు లెక్కించేసరికి సూర్యుడు అస్తమించాడు. పౌర్ణమి చంద్రుడు ఆకాశంలోకి వచ్చేసాడు.

ఓట్లు లెక్కించిన తర్వాత జాలీ నానమ్మ ముందుకు వచ్చింది. విజేత పేరు ప్రకటించడానికి ముందు ఆమె "ఒక మంచి రాజు తన ప్రజలను జాగ్రత్తగా చూసుకుంటాడు. జంతువులు భయం లేకుండా అతని పాలనలో జీవించినప్పుడు రాజ్యం శాంతియుతంగా ఉంటుంది. అప్పుడు తమపై ప్రేమ, గౌరవం పొందడానికి మిమ్మల్ని ఎవరూ బెదిరించలేరు. భయ పెట్టలేరు. అవి లేకుండా రాజు లేడు. చంపకవనంలోని నివాసులు తమ రాజు షేర్‌సింగ్‌ను ప్రేమిస్తున్నారు. గౌరవిస్తున్నారు. కాబట్టి వాళ్లు మళ్లీ ఒకసారి అతన్నే రాజుగా ఎన్నుకున్నారు" అని చెప్పింది.

జంతువులన్నీ చప్పట్లు కొట్టాయి. సంతోషం పట్టలేక కేకలు వేసారు. షేర్‌సింగ్ కూడా నవ్వేసాడు. తాను ఓడిపోవడంతో పులి మౌనం వహించి అడవిలో నుంచి వెళ్లిపోయింది. చంపకవనం అడవంతా మళ్లీ నవ్వులతో నిండిపోయింది. ●

అందమైన రంగులు నింపండి

దారి చూపండి

మే 8న ప్రపంచ వలస పక్షుల దినోత్సవం. ఫ్లేమింగో తన ఫ్రెండ్స్‌ని చేరే దారి చూపండి.



జవాబులు చివరి పేజీలో చూడండి.

ష్... నవ్వొద్దు... హహ్హహ్హ

టక్ టక్!
ఎవరక్కడ?
కంగా కంగా ఎవరు?
ఓహెూ కంగా-రూకి చిన్న పేరా?

- అనికేత్ పాటిల్, 8 సంవత్సరాలు, ఇండోర్.

ప్ర : బర్త్ డే కేక్ రాయిలా ఉంది ఎందుకు?
జ : ఎందుకంటే అది మార్బుల్ కేక్.

- రుద్ర మవానీ, 12 సంవత్సరాలు, వడోదరా.

ప్ర : ఏ ప్రశ్నకు 'అవును' అని ఎన్నడూ జవాబు చెప్పలేవు?
జ : ఇంకా నిద్రలోనే ఉన్నారా?

- కమలాజైన్, 11 సంవత్సరాలు, న్యూఢిల్లీ.

టక్ టక్!
ఎవరక్కడ?
హూ
హూ ఎవరు?
అదొక గుడ్లగూబ లాంటిది.

- అక్షంత పూజారీ, 10 సంవత్సరాలు, ముంబై.

మేనేజర్ సంతాని ఇంటర్వ్యూలో అడిగాడు. ప్రపంచాన్ని మోసే బాక్సు ఏది?
సంతా : పోస్టు బాక్సు.

- ఆశ్వీభాగ్, 10 సంవత్సరాలు, గుజరాత్.

హహ్హహ్హ హహ్హహ్హ హహ్హహ్హ హహ్హహ్హ

ప్ర : ఒక సైంటిస్ట్ శ్వాసను తాజాగా ఎలా చేసుకోగలడు?
జ : ఎక్స్‌పెరి-మింట్స్‌తో!

- నీమా.కె, 7 సంవత్సరాలు, కేరళ.

శాన్వీ : ఫాస్ట్, లౌడ్, క్రంచీగా ఉండేది.
కిరణ్ : కాక్‌రోచ్.
శాన్వీ : కాదు, రాకెట్ చిప్!

- హరితా మెహతా, 8సంవత్సరాలు, అహ్మదాబాద్.

ప్ర : బ్రౌన్‌గా జుట్టుతో సన్‌గ్లాసెస్ పెట్టుకుని ఉండేది?
జ : సెలవుల్లో కొబ్బరికాయ.

- శారదా, 9 సంవత్సరాలు, బేకల్.

పాపు : మేడమ్, జాతీయ గీతం పాడేటప్పుడు విగ్రహంలా నిల్చుంటాము కదా?
టీచర్ : అవును.
పాపు : కానీ జాతీయ గీతం పాడేటప్పుడు జాతీయ జంతువు వస్తే ఏం చేస్తాం?

- పల్లవి నేగి, 12 సంవత్సరాలు, లక్నో.

రాహుల్, జగన్‌లు సిటీ సెంటర్‌లో జాగింగ్ చేస్తున్నారు.
రాహుల్ : అలసిపోయాను. గోల్డెన్ మిల్క్ దగ్గర కాఫీ తాగుదాం. అక్కడ టేస్టీగా ఉంటుందట.
జగన్ : నీకు పిచ్చా, ఫుడ్ పాయిజన్ అవుతుంది.
రాహుల్ : ఎందుకు?
జగన్ : అక్కడ '1951 నుంచి' అని రాసుంది. 70 ఏళ్ల పాత కాఫీ తాగుతావా?

- ఓ.మన్‌కడ్, 11 సంవత్సరాలు, బెంగళూరు.

టక్ టక్!
ఎవరక్కడ?
వాట్స్.
వాట్స్ ఎవరు?
వాట్స్ ఫర్ డిన్నరా?
నాకు ఆకలిగా ఉంది.

- ఛాయాకుమార్, 12 సంవత్సరాలు, న్యూఢిల్లీ.

మీరు రాసిన పొడుపు కథలు, తెలిసిన చిట్కాలు, గీసిన బొమ్మలు మీ పేరు, వయసు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియజేస్తూ మాకు పంపించండి :
'చంపక్', ఢిల్లీప్రెస్, ఎ-4, శ్రీరామ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, వడాలా, ముంబై-400031.
ఇ మెయిల్ : writetochampak@delhipress.in,
SMS: 8657402248
ఆన్‌లైన్‌లో చూడండి :
www.facebook.com/ChampakMagazine
https://www.youtube.com/ChampakSciQ



డమరూ – బ్యాంక్ అకౌంటు
కథ ● శివేష్ శ్రీవాత్సవ్
డమరూ ఫారెస్ట్ బ్యాంక్ యజమాని డీకోస్టా ఎలుగుబంటి దగ్గర పనిలో చేరాడు.
ఫ్రెండ్స్, మన బ్యాంకులో అకౌంట్లు తెరవమని అడవిలో మరికొన్ని జంతువులను అడిగాము.
సార్, బ్యాంక్ అకౌంట్ అంటే ఏమిటి?
ఇదిగో లాకర్స్‌ని తాళం చెవితో తెరుస్తున్నాను కదా. ఇలాగే బ్యాంకులో డబ్బు భద్రంగా పెట్టుకోవడానికి అకౌంటు తెరవాలి.
ఓకే.
ఆదివారం రోజున...
నీకు మరిన్ని వివరాలు తర్వాత చెబుతాను.
మాకు అకౌంటు ఓపెన్ చేయండి.
చాలా మంచిది. ఇక్కడే ఓపెన్ చేసేస్తాను.
వావ్, ఆదివారం రోజున డమరూ మన కోసం అకౌంట్ తెరిచేసాడు. మొత్తం బ్యాగుల్లో నింపేద్దాం.
అవును సార్, ఇది మీ బ్యాంకే.
మరుసటి రోజు
ఏమైంది? బ్యాంకు దోపిడీ జరిగిందా?
లేదు సార్, నేను ఫ్యానీ నక్క, అతని స్నేహితుల అకౌంట్లు తెరిచేసాను.
ఏమిటీ? ఫ్యానీ ఒక దొంగ. లాకర్లు తెరవాలని నీకు ఎవరు చెప్పారు?
అకౌంట్లు ఇలా ఓపెన్ చేయాలని మీరే చెప్పారు కదా.
నేను ఉదాహరణ చెప్పి వివరించాను. ఇప్పుడంతా దోపిడీకి గురయ్యాము.
అలాంటప్పుడు నాకు సరిగ్గా వివరించాల్సింది.
పారిపో, ఇక్కడి నుంచి.
SONAL

ప్రియమైన నర్సు

కథ ● వందనా గుప్తా

పరాస్ తండ్రి వృత్తిరీత్యా ఒక డాక్టరు. అతడు సొంతంగా క్లినిక్ పెట్టుకున్నాడు. అందులో రోగుల కోసం 10 గదులు, ఒక ఆపరేషన్ థియేటరు ఉన్నాయి. సమయానుసారం ఇతర డాక్టర్లు క్లినిక్‌కి వచ్చేవారు. దీనితో పాటు అతడు రోగులను చూసుకోవడానికి ఎంతోమంది నర్సులను పెట్టుకున్నాడు.

ఒక రోజు సాయంత్రం తన స్నేహితులతో పరాస్ ఆడుకుంటున్నప్పుడు అతని స్నేహితురాలు అను అటువైపు వచ్చింది. అక్కడ ఉన్న ప్రతి ఒక్కరికి చాకొలెట్లు ఇవ్వడం మొదలుపెట్టింది.

"ఈ రోజు నీ పుట్టినరోజా?" అని ఆమెను అడిగాడు పరాస్.

"లేదు. లేదు! నా పుట్టినరోజు కాదు. నిజానికి మా పెద్దన్నయ్య మెడికల్ కాలేజీలో చేరాడు. నాలుగు సంవత్సరాలు చదివిన తర్వాత అతడు అధికారికంగా ఒక నర్సు అవుతాడు" అను ఎంతో సంతోషంగా చెప్పింది.

"ఓహ్, కానీ అతడు ఎందుకు నర్సు కావాలని ఎంపిక చేసుకున్నాడు. చాలావరకు అమ్మాయిలు నర్సు కావాలని ఈ వృత్తిని ఎంచుకుంటారు. అతడు నర్సుకి బదులుగా డాక్టరు కావలసింది. మా నాన్న పేరున్న డాక్టరు. అతని చికిత్స కోసం రోగులు ఎదురుచూస్తుంటారు. అతడు క్లినిక్‌లోకి అడుగుపెట్టగానే తన తెల్లని మెడికల్ కోటు వేసుకుంటాడు. మెడకు స్టెతస్కోపు వేలాడుతుంది. అతడు ఎంతో దర్జాగా ఉంటాడు" పరాస్ గర్వంగా చెప్పాడు.

ఇది విన్న అను ముఖకవళికలు మారిపోయాయి. "మ్మ్... ఎవరైనా సరే నర్సు కావచ్చు. ఈ కాలేజీ ఉంది అబ్బాయిలకు అమ్మాయిల కోసం" గొణుక్కుంటూ ఆమె వెళ్లిపోయింది.

కొన్ని రోజుల తర్వాత అకస్మాత్తుగా పరాస్ తాతయ్య పొట్టలో నొప్పి ఏర్పడింది. పరీక్షలు చేసిన పరాస్ వాళ్ల నాన్న ఈ నొప్పి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడినందున వచ్చిందని గుర్తించాడు. దానికి వెంటనే ఆపరేషన్ చేయవలసి ఉంది.

వెంటనే ఆపరేషన్ చేసారు. ఆపరేషన్ విజయవంతమైంది. తర్వాత పరాస్ తాతయ్యను మూడు నాలుగు రోజులు తన క్లినిక్‌లో విశ్రాంతి తీసుకోమని చెప్పాడు.

ఇది పరాస్ స్కూల్ సెలవుల కాలం. రాత్రి అతని తండ్రి క్లినిక్ నుంచి ఇంటికి తిరిగి వచ్చినపుడు పరాస్ అతనితో "నాన్నా, తాతయ్యను కలవడానికి నేను క్లినిక్‌కి రావచ్చా?" అని అడిగాడు.

"రావచ్చు. నువ్వు అతన్ని కలవవచ్చు. కానీ అతన్ని నువ్వు అస్సలు ఇబ్బంది పెట్టవద్దు. అతనికి విశ్రాంతి అవసరం" అతని తండ్రి వివరించి చెప్పాడు.

మరునోటి రోజు పరాస్ తన తాతయ్య దగ్గరికి వెళ్లాడు. కొద్ది నిమిషాల్లో ఒక నర్సు రోజీ గదిలోకి వచ్చి పరాస్ తాతను చూస్తూ "ఇప్పుడు మీకెలా ఉంది? బ్రేక్‌ఫాస్ట్ చేసారా" అని అడిగింది.

పరాస్ వాళ్ల తాతయ్య తన తలను ఊపాడు. రోజీ తాతయ్యను చెక్ చేసింది. తర్వాత డాక్టరు రాసిచ్చిన చార్ట్ ప్రకారం ఒక డోసు మెడిసిన్ ఇచ్చింది.

ఆమె వేసుకున్న స్మార్ట్ డ్రెస్, చక్కగా దువ్వుకున్న జుట్టు, చూపించే సానుభూతి, చిరునవ్వు వ్యక్తిత్వంతో ఉన్న నర్సు రోజీని చూసి పరాస్‌లో ఆమెపై గౌరవభావం ఏర్పడింది.

ఆమె ఈ గదిలో నుంచి వెళ్లిపోగానే, మరొక గదిలోకి వెళ్లింది. అయితే పరాస్ ఆమెను

అనుసరించాడు. ఆ గదిలోకి తొంగి చూసాడు.

ఆ గదిలో పరాస్ వయసుతో సమానమున్న ఒక అబ్బాయి ఉన్నాడు.

“ఏమిటది? నువ్వింకా బ్రేక్‌ఫాస్ట్ చేయలేదా?” రోజీ ఆ అబ్బాయిని అడిగింది.

“అదేం విషయం సిస్టర్, నేను అతనికి బ్రేక్‌ఫాస్ట్ చేయించాలని శతవిధాలా ప్రయత్నించాను. కానీ అతడు తాను పాయసం తినను అని మళ్లీ మళ్లీ చెబుతున్నాడు” ఆ అబ్బాయి వాళ్ల తల్లి నర్సు రోజీకి ఫిర్యాదు చేసింది.

“కానీ పాయసం ఆరోగ్యానికి ఎంతో లాభదాయకమైనది. ఒకసారి నువ్వు పూర్తిగా కోలుకుంటే మీ అమ్మ నీకు ఇష్టమైన ఫలహారాలు, పిండి వంటలు చేసి పెడుతుంది. కానీ ఇప్పుడు మాత్రం నువ్వు పాయసం తినేసెయ్. మందులు కూడా వేసుకో. ఈ అత్యవసరమైన న్యూట్రిషనల్ ఫుడ్స్ తీసుకోపోతే నువ్వు ఆడుకోవడానికి ఎలా తొందరగా సిద్ధం కాగలవు?” ఇలా అన్ని విధాలుగా సర్ది చెప్పిన తర్వాత రోజీ అతనికి పాయసం తినిపించింది.



నర్సు రోజీ ఆ అబ్బాయికి వైద్యపరమైనవన్నీ ఏర్పాటు చేసాక ఒక అమ్మాయి 7వ నెంబర్ గది నుంచి పరుగెత్తుకు వచ్చింది. ఆమె విచారంగా కనిపించింది.

సిస్టర్, నా భర్త తన పాదాల్లో భయంకరమైన నొప్పితో బాధపడుతున్నాడు. దయచేసి రండి, వచ్చి చెక్ చేయండి” అని అడిగింది.

రోజీ వెంటనే ఆమెను అనుసరిస్తూ ఆమె భర్త ఉన్న గదిలోకి వెళ్లింది. ఆమెను గమనిస్తున్న పరాస్ కూడా నర్సును అనుసరించాడు. కిటికీలో నుంచి తొంగి చూడటం మొదలుపెట్టాడు.

అతడు కూర్చున్న పొజిషన్ చూసి రోజీ “మీ పాదాల్లో ఎన్నో బోన్ ఫ్రాక్చర్లు ఉన్నాయి. మీరు ఈ పాదాలపై బరువు పెడితే మీరు తీవ్రమైన నొప్పితో బాధపడతారు” అని రోగికి చెప్పింది.

“సిస్టర్, రోజంతా నాకు బెడ్‌మీద పడుకోవాలంటే బోరింగ్‌గా ఉంది. అందుకే నేను బెడ్‌పైన కూర్చోవడానికి ప్రయత్నించాను” రోగి ఆమెకు చెప్పాడు.

“మీరు కూర్చునే సరైన పోస్చర్ నాకు చూపించండి” అని రోజీ అడిగింది. రోగి తన రెండో కాలు ఆధారం చేసుకుని కూర్చునే విధంగా మంచాన్ని కొద్దిగా ఎత్తి సెట్ చేసింది.

“ఇప్పుడు నీకు హాయిగా ఉందా? నీకు ఇంకా నొప్పి అనిపిస్తే నేను నీకు పెయిన్ కిల్లర్ ఇంజక్షన్ కూడా ఇస్తాను” అని రోజీ వివరించింది.

అలాగే అంటూ రోగి తల ఊపాక రోజీ అతనికి ఇంజక్షన్ ఇచ్చింది. ఆమె



ఆ గదిలో నుంచి బయటకు వెళ్లాక రోజీ దృష్టి పరాస్‌పైన పడింది. కిటికీ వెనకాల నిలబడి అతడు తనను గమనిస్తున్న విషయం గ్రహించింది.

“బాబూ దయచేసి నీ గదికి వెళ్లిపో. ఇక్కడ నువ్వు ఎక్కడ పడితే అక్కడ తిరిగితే ఇతర గదులలో ఉన్న రోగుల నుంచి క్రిములు నిన్ను పట్టుకుంటాయి” అని చెప్పింది.

‘ఆమె ప్రతి ఒక్కరిని ఎంత బాగా చూసుకుంటోంది’ అని పరాస్ తన తాతయ్య గది నుంచి బయటికి వచ్చినప్పుడు అనుకున్నాడు.

క్లినిక్‌లో వాళ్ల తాతయ్య అడ్మిట్ అయినప్పటి నుంచి పరాస్ దాదాపు ప్రతిరోజూ రావడం మొదలుపెట్టాడు. వచ్చిన ప్రతిసారి అతడు నర్సులను గమనిస్తూ ఉండేవాడు. వాళ్లు రోగులకు ఎలా మందులు ఇస్తున్నారో వారికి ఎలా మద్దతు ఇస్తున్నారో దెబ్బలకు ఎలా కట్లు కడుతున్నారో ఇతర సమయాల్లో ఎలా ఉంటున్నారో ఇవన్నీ గమనించేవాడు. రోగుల బ్లడ్‌ప్రెషర్ ఎలా వాళ్లు లెక్కిస్తున్నారో చూసేవాడు.

‘ఈ నర్సులు ఎంత హార్డ్‌వర్క్ చేస్తున్నారు’ అని పరాస్ ఆలోచించాడు. ఇప్పుడు అతడు నర్సులను ఇష్టపడటం మొదలుపెట్టాడు.

ఇంతలో అతనికి స్నేహితురాలు అను గుర్తుకు వచ్చింది.

“ఆమె పెద్దన్నయ్య నర్సులలాగా రోగులను ఎంతో శ్రద్ధగా చూసుకోబోతున్నాడు. ఆమె పెద్దన్నయ్యను నర్సు కాకుండా డాక్టర్ అయితే బాగుంటుందని చెప్పి నేను పొరపాటు చేసాను. నేను నర్సుల గురించి అలాంటి అవమానపూర్వక కామెంట్స్ చేయకుండా ఉండాల్సింది. నేను నిజంగానే బాధపడాలి.”

కొన్ని రోజుల తర్వాత పరాస్ తండ్రి ఇంటికి కొన్ని గిఫ్ట్ ప్యాక్‌లు తీసుకువచ్చాడు.

“నాన్నా, ఈ గిఫ్ట్ ప్యాక్స్ ఎందుకు తీసుకువచ్చావు?” అని పరాస్ తండ్రిని అడిగాడు.

“బాబూ నిజానికి మే నెల 12వ తేదీ అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. కాబట్టి నేను ఈ ప్రత్యేక రోజును పండగలాగా చేయాలనుకున్నాను. నేను ఈ రోజు నా క్లినిక్‌లో పనిచేసే నర్సులకు ఈ గిఫ్ట్ ప్యాక్‌లు ఇవ్వబోతున్నాను” అని చెప్పాడు.

“నాన్నా నువ్వు ఒక అద్భుతమైన పని చేస్తున్నావు. తాతయ్య ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పుడు నేను ఈ నర్సులు చేసిన హార్డ్‌వర్క్ చూసాను.”

“అవును ఒక నర్సు ఉద్యోగం కఠినమైనదే కాదు, ముఖ్యమైన బాధ్యతలతో కూడి ఉంటుంది. ఒక రోగిని తప్పుడు భంగిమలో ఉంచినా, తప్పుడు డోస్ ఇచ్చినా అది చాలా ఇబ్బంది కలిగిస్తుంది. దీంతోపాటు ఈ నర్సులు నైట్ షిఫ్టులలో పనిచేస్తారు.

అప్పుడు వారు రాత్రంతా మేల్కొని ఉంటారు. రోగులపై నిరంతర దృష్టి పెడుతూ వారి కదలికలను గమనిస్తుంటారు. ఎప్పటికప్పుడు మెడిసిన్ మోతాదులను అప్‌డేట్ చేస్తుంటారు. రోగులు లేవలేని స్థితిలో వారి మల మూత్రాలను ఎత్తిపోయడం, దుస్తులు మార్చడం లాంటివి చేస్తుంటారు" అని పరాస్ తండ్రి అతని తలలో వేళ్లు జొనుపుతూ చెప్పాడు.

"నీకు తెలుసా, బాబూ చాలావరకు రోగులు ఆసుపత్రిలో మంచం మీద పడుకుని, మందులు తీసుకుని సాధారణ, పోషక విలువలున్న ఆహారం తీసుకుంటూ వాళ్లు చిరాకు పడుతుంటారు. విసుగు చెందుతుంటారు. అలాంటి స్థితిలో వారిని ఎంతో ఓపిగ్గా, ప్రేమగా చూసుకోవాలి. సున్నితంగా వ్యవహరించాలి. మన నర్సులందరూ ఈ బాధ్యతలన్నీ చక్కగా నెరవేరుస్తారు" అని పరాస్ తండ్రి నవ్వుతూ చెప్పడం ముగించాడు.

ఇది విన్న పరాస్ ఒక నిర్ణయానికి వచ్చాడు. అతడు ఒక అను అన్నయ్య కోసం ఒక అందమైన గ్రీటింగ్ కార్డు తయారుచేసి దానికి ఒక రిబ్బన్‌తో చాకొలెట్ పెట్టాడు. కార్డు పైన అతడు "ప్రియమైన నర్స్ సోదరుడి కోసం" అని రాసాడు.

మే నెల 12వ తేదీన పరాస్ అను వాళ్ల ఇంటికి వెళ్లాడు. అను అన్నయ్యకు ఈ గ్రీటింగ్ కార్డు ఇచ్చాడు.

"కానీ నేనింకా నర్స్ కాలేదు" అని నవ్వుతూ చెప్పాడు అను వాళ్లన్నయ్య.

"కానీ మీరు త్వరలోనే నర్సులలో ఒకరు అవుతారు" పరాస్ బదులిచ్చాడు.

తర్వాత అతను అనువైపు తిరిగి "దయచేసి నన్ను క్షమించు అను, ఒక నర్సు పాత్ర ఎంత ఉంటుందో నేను అవగాహన చేసుకోలేకపోయాను. కానీ ఇప్పుడు మీ అన్నయ్యను చూసి అతడు నర్సు కాబోతున్నందుకు ఎంతో గర్వంగా భావిస్తున్నాను" అని చెప్పాడు.

ఇప్పుడు అను సంతోషంగా ఉంది. ●

AMALGAMATION GRAPHICS

ఆసక్తికర విజ్ఞానం

కాంతి లక్షణాలు తెలుసుకోండి!

పేపర్ బౌల్ మీద మ్యాజికల్ రెయిన్‌బో సృష్టించండి.

మీకు కావలసినవి :

● టిష్యూ
● స్కెచ్ పెన్స్ ● నీళ్ల నింపిన ప్లేటు.

ఇలా చేయండి :

1. టిష్యూని సగానికి మడిచి, తొలి సగంలో 'రెయిన్ బో' అని రాయండి.

2. మడత తీసి స్కెచ్ పెన్ కలర్స్‌తో రెయిన్‌బో గీయండి.

3. మళ్లీ టిష్యూని మడచండి.

4. నీళ్ల నింపిన ప్లేటులో నిదానంగా టిష్యూని ఉంచండి.

చూడండి :

మీరు నీళ్లలో టిష్యూని ఉంచితే రెయిన్ బో వెంటనే ఫస్ట్ పేజీలో కనిపిస్తుంది.

ఆలోచించండి :

రెయిన్ బో ఫస్ట్ పేజీలో ఎలా కనిపిస్తుంది?

టిష్యూని నీళ్లలో పెడితే తడిసిపోయి, ట్రాన్స్‌పరెంట్ అవుతుంది. దాంతో కలర్స్, రాతలు పైకి కనిపిస్తాయి. ఎందుకంటే పొడిగా ఉన్నప్పుడు టిష్యూ తెల్లకాంతిలోని రంగులన్నీ రిఫ్లెక్ట్ చేస్తుంది, కానీ తడిగా ఉంటే ఏ కలర్‌ని రిఫ్లెక్ట్ చేస్తుంది, కానీ తడిగా ఉంటే ఏ కలర్‌నీ రిఫ్లెక్ట్ చేయకుండా ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటుంది.

కాంతి వంగినప్పుడే రిఫ్లెక్ట్ అవుతుంది. ఇలా వంగటాన్నే రిఫ్రాక్షన్ అంటారు. ఇది కాంతి ప్రయాణించే వస్తువు మీద ఆధారపడి ఉంటుంది. ఒక పదార్థం నుంచి మరో దానిలోకి కాంతి ప్రవహించేటప్పుడు 'రిఫ్రాక్టివ్ ఇండెక్స్' అనేది కాంతి వంగే తీవ్రతను సూచిస్తుంది. ఈ ప్రయోగంలో కాంతి గాలి నుంచి డ్రై టిష్యూలోకి ప్రసరించినప్పుడు అక్కడ గాలి, డ్రై టిష్యూ రెండు పదార్థాలు ఉండటం వల్ల వంగుతుంది. కానీ గాలి నుంచి తడి టిష్యూలోకి వెళ్లేటప్పుడు అది అంతగా వంగదు. ఎందుకంటే నీరు, గాలి మధ్య వ్యత్యాసం అధికంగా ఉండదు. దీంతో టిష్యూ ట్రాన్స్‌పరెంట్‌గా కనిపిస్తుంది.

తెలుసుకోండి :

రిఫ్రాక్టివ్ ఇండెక్స్ (వక్రీభావన సూచిక)ని దేనికి ఉపయోగిస్తారు?

సైంటిస్టులు ఒక గ్లాస్ తయారుచేసారు. అది ఒపెక్ (కాంతి నిరోధకం). కానీ స్విచ్ ఆన్ చేస్తే ట్రాన్స్‌పరెంట్ అవుతుంది. ఎలక్ట్రానికల్‌గా ఛార్జ్ చేస్తే గ్లాస్ రిఫ్రాక్టివ్ ఇండెక్స్ మారుతుంది.

ప్రస్తుతం కొన్ని లగ్జరీ కార్లలో ఇలాంటి గ్లాస్ సన్‌రూఫ్‌గా ఉంది. బటన్ నొక్కటంతో ఒపెక్, ట్రాన్స్‌పరెంట్‌గా మారుతుంది. భవిష్యత్తులో ఇంటి గోడలను ఇలాంటి గ్లాస్‌తో చేస్తారు. దీంతో అవి జెయింట్ కిటికీల్లా ఉంటాయి. ఉదాహరణకు ఇలాంటి మెటీరియల్‌తో చేసిన రూఫ్‌ని ఊహించండి. రాత్రి ట్రాన్స్‌పరెంట్ మోడ్‌లో ఆన్ చేయగానే నక్షత్రాలు కనిపిస్తుంటాయి.

ఏమిటో చెప్పండి

1. నాలో ఎన్నో దాగి ఉంటాయి.
ఎల్లుండిని రేపటి కంటే ముందే
చూపిస్తాను?
నేను ఎవరు?

2. పుట్టలేదు, కానీ ఇక్కడ ఉన్నాను,
పేరు లేదు, కానీ పెట్టారు,
సైన్సు నన్ను సృష్టించింది.
నేను ఎవరు?

3. నేను ఒక పదాన్ని.
తొలి రెండు అక్షరాలు తీస్తే
చాలా మంట.
నేను ఎవరు?

4. భవనాలు నిర్మిస్తాను,
సముద్ర తీరాల్లో కనిపిస్తాను,
ఎడారుల్లో ఎక్కువ ఉంటాను,
నేను ఎవరు?

5. నా మీద జనం రాత్రింబవళ్లు
నడుస్తుంటారు.
నేను ఎవరు?

మీకెన్ని తెలుసు?

1. పపంచ ప్రసిద్ధ 'ఖజురహో' కళాఖండాలు ఎక్కడ ఉన్నాయి?
(క) గుజరాత్
(ఖ) ఒడీశా
(గ) మధ్యప్రదేశ్
(ఘ) మహారాష్ట్ర

2. మనిషి వాడిన మొదటి లోహం ఏది?
(క) ఇనుము
(ఖ) కాంస్యం
(గ) బంగారం
(ఘ) రాగి

3. ఉష్ణ మండల గడ్డి మైదానాలు ఏవి?
(క) టైగా
(ఖ) సవానా
(గ) పంపాస్
(ఘ) ప్రయరీస్

4. ఐసీఏఓ అంటే ----------------
(క) ఇంటర్నేషనల్ సివిల్ ఏవియేషన్ ఆర్గనైజేషన్.
(ఖ) ఇండియన్ కార్పొరేషన్ ఆఫ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్.
(గ) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ ఆఫ్ అకౌంట్స్ ఆర్గనైజేషన్.
(ఘ) ఏదీ కాదు.

జవాబులు (ఏమిటో చెప్పండి) : 1. డిక్షనరీ 2. క్లోన్ 3. వెటకారం 4. ఇసుక 5. సైడ్‌వాక్

జవాబులు (మీకెన్ని తెలుసు) : 1. గ 2. ఘ 3. ఖ 4. క.

పదాలు వెతకండి

E	I	C	E	C	R	E	A	M	J	K
F	G	H	B	F	F	U	L	U	H	C
Y	M	M	A	M	D	U	A	T	E	L
A	Z	X	L	C	V	B	N	N	M	P
D	Q	W	L	T	H	O	T	U	S	R
I	G	J	L	E	I	G	R	O	U	B
L	H	E	A	T	K	N	I	P	M	A
O	T	Y	A	I	O	A	T	L	M	R
H	Q	C	S	W	E	M	M	K	E	V
G	A	F	G	T	H	B	N	N	R	M
V	U	M	B	R	E	L	L	A	V	S

ఇక్కడ ఇచ్చిన గ్రిడ్‌లో కింది పదాలు అడ్డదిడ్డంగా ఉన్నాయి. వాటిని వెతకండి.

SUMMER
BALL
MANGO
UMBRELLA
HOLIDAY
FUN
HEAT
ICECREAM
HOT
VACATION

జవాబులు చివరి పేజీలో చూడండి.

లాజిక్ - మ్యాజిక్

ఇచ్చిన క్లూ ఆధారంగా డైనోసార్లని వయసుతో మ్యాచ్ చేయండి.

- డైనో అన్నింటికంటే చిన్నది.
- జోజోకి తన శరీరం మీది గీతల సంఖ్యతో సమానమైన వయసు ఉంటుంది.
- కికీ జోజో కంటే నాలుగేళ్లు పెద్దది.
- టాలీ బేసి సంఖ్యలో వయసు కలిగి ఉంటుంది.



ఇక్కడ ప్రతి రోబోట్‌కి ఒక ఆకృతి కావాలి. క్లూ ఆధారంగా వాటికి కావల్సిన ఆకారాలను గుర్తించండి.

- టిటో ఆకృతికి వంపులు ఉంటాయి.
- రాబీ 6 సైడ్స్ ఉండే ఆకృతి ఎంచుకుంటుంది.
- హ్యాటీ ఆకృతికి నాలుగు సైడ్స్ ఉంటాయి.
- టిగ్లో ఆకృతికి స్క్వేర్ ఉండదు.



జవాబులు చివరి పేజీలో చూడండి.

ఫ్యాన్ల అభిమాని

కథ ● మురళీ టీవీ

ఫరా ఒక అందమైన చిన్న అమ్మాయి. ఆమె ఫ్యాన్ల అభిమాని. వాళ్ల తల్లిదండ్రుల గదిలో ఎరుపు రంగు సీలింగ్ ఫ్యాన్ ఉంది. నానమ్మ గదిలో పాత తెలుపు రంగు ఫ్యాన్ ఉంది. ఫరా దగ్గర నీలం రంగు టేబుల్ ఫ్యాన్ ఉంది. అయినా ఫరా "మన వర్క్ ఏరియా, స్టోర్ రూమ్‌లో ఫ్యాన్ లేదు" అని ఫిర్యాదు చేసింది. "నా పమ్మీ పిల్లి కోసం కూడా ఒక చిన్న పసుపు రంగు ఫ్యాన్ కావాలి" అని అడిగింది.

"నువ్వు అడిగిన విధంగా ప్రతి చోట ఫ్యాన్లు ఉండవు" ఫరా తల్లి తిరిగి జవాబు ఇచ్చింది.

ఫరా ముఖం పాలిపోయింది. ఫరా విచారంగా తన నీలం రంగు టేబుల్ ఫ్యాన్ దగ్గర కూర్చుని "నేను ఎవ్వరితో మాట్లాడను" అంది.

'ఫ్యాన్ల అభిమాని" అంటూ నానమ్మ నవ్వుకుంటూ వచ్చింది. ఆమె లేత బుగ్గలపై చిటిక వేస్తూ "నాతో పాటు రా, మనం సహజమైన ఫ్యాన్లతో ఆనందిద్దాం" అని చెప్పింది.

"సహజమైన ఫ్యాన్లు" ఫరా సంతోషంగా అరిచింది.

"పద ఇప్పుడు వెళదాం" అంది.

వాళ్ల నానమ్మ, ఫరా ఇద్దరు కలిసి విహరించడానికి బయటకు వెళ్లారు.

ఇంటికి కొంచెం దూరంలో ఉన్న కొండ దగ్గర నానమ్మ ఆగింది "షాప్ ఎక్కడ ఉంది?" అని ఫరా అడిగింది.

"ప్రకృతే ఒక పెద్ద షాపు. నేను నీకు చాలా ఫ్యాన్లు చూపిస్తాను" అని నానమ్మ జవాబు ఇచ్చింది.

అకస్మాత్తుగా గాలి బాబాయి గట్టిగా వీచాడు. ఫరా



ఫ్రాక్ గాలిలో లేచిపోయింది. గాలి బాబాయి ఫరాను సున్నితంగా తాకాడు. "ఇది చాలా మెత్తగా, చల్లగా ఉంది" అని అంది ఫరా. నానమ్మ చప్పట్లు కొట్టింది. ఏవో శబ్దాలు చేసింది. పెద్ద మొత్తంలో పావురాలు, గోరింకలు, మైనాలు రెక్కలు ఆడిస్తూ ఫరా చుట్టూ చేరాయి. "వావ్, వాటి రెక్కలు ఫ్యాన్స్‌లాగా ఉన్నాయి" అని ఫరా చప్పట్లు కొట్టింది.

డూడీ పావురం "నేను నీ వైట్ ఫ్యాన్‌ని" అని చెప్పింది.

ముద్దొచ్చే లవ్ బర్డ్ అనుకరించింది. "హే, నేను నీ బ్రౌన్ ఫ్యాన్‌ని" అంది.

స్వీటీ రామచిలుక ఫరా భుజంపై నుంచి "నన్ను చూడు, నీ గ్రీన్ ఫ్యాన్‌ని" అని గొంతు చించుకుని అరిచింది.

ఇంతలో పాన్సీ నెమలి పొదలలో నుంచి బయటకు వచ్చి రెక్కలు ఆడించింది. ఫరా దాన్ని చూసి "పాన్సీ ఫ్యాన్. గార్జియస్ ఫ్యాన్" అని అరిచింది.

ఫరా తన అభిమానులతో సంతోషంగా ఆడుకుంది. "చీకటి పడబోతోంది. ఇంటికి వెళదాం" అని నానమ్మ చెప్పింది.

"తప్పకుండా" ఫరా అంది.

"డాలీ బాతు, హీనా కోడి నా ఇద్దరు అభిమానులు ఇంటి దగ్గర ఉన్నారు. నా కోసం వాళ్లు ఎదురు చూస్తుంటారు" అని చెప్పింది. ఫరా పాడింది, ఆడింది. చెట్లు, పక్షుల వైపు చేయి ఊపింది.

"నానమ్మా, నాకు నువ్వు ఈ రోజు ఎంతోమంది అభిమానులను చూపించావు" అని ఫరా వాళ్ల నానమ్మతో చెప్పింది.

ఫరా డాలీ, హీనాల దగ్గర కూర్చుంది. ఫరా తిరిగి ఇంటికి వెళుతుండటం చూసి అవి సంతోషంగా రెక్కలు టపటపలాడించాయి.

మరోసారి 'గాలి బాబాయి' సున్నితంగా వీచాడు. మొక్కలు తమ ఆకులు, పూలను కదిలించాయి. పక్షులు రెక్కలు టపటపలాడించాయి. సీతాకోక చిలుకలు ఫరా చుట్టూరా తిరుగుతూ ఉల్లాసంగా రెక్కలు ఆడించాయి.

ఫరా ముఖం నవ్వుతో విప్పారింది. "వావ్ నేను ఫ్యాన్‌లకే ఫ్యాన్‌వి" అంది.

ఫరా తల్లి గట్టిగా నవ్వుతూ "అనుమానం లేదు. నువ్వు ఫ్యాన్‌లకే ఫ్యాన్‌వి. ఫ్యాన్ గురించి ఏమైనా చెప్పు" అని అడిగింది.

ఫరా వెంటనే జవాబు ఇచ్చింది. "ఫ్యాన్ ఒక నిత్యావసర వస్తువు. అది సీలింగ్ ఫ్యాన్ కావచ్చు. టేబుల్ ఫ్యాన్ కావచ్చు లేదా స్టాండింగ్ ఫ్యాన్ కావచ్చు. ఇది గది అలంకరణను పెంచుతుంది. ఎండాకాలంలో చల్లదనాన్ని ఇస్తుంది" అని చెప్పింది.

"వావ్, ఇది అద్భుతం" తల్లి జవాబు ఇచ్చింది.

"అయినా ఒకటి గుర్తుంచుకో. ఫ్యాన్ వాస్తవానికి గది ఉష్ణోగ్రతను తగ్గించదు. కానీ దాని గాలి వీచే విధానం మనకు చల్లగా అనిపిస్తుంది. మీకు సౌకర్యవంతంగా అనిపిస్తుంది. నువ్వు గదిలో నుంచి బయటికి వెళ్లినప్పుడు ఫ్యాన్ ఆపి వేయాలి. ఫ్యాన్లు ఇచ్చే

చల్లని గాలి ప్రభావంతో మనుషులకు విశ్రాంతి కలుగుతుంది. కానీ అవి గదిని చల్లబరచవు" అని చెప్పింది.

ఫరా నవ్వింది. తర్వాత తల్లి వివరించింది.

"ఫ్యాన్ గాలిని మన చర్మంపై మళ్లించినప్పుడు అది మన శరీరంలోని మాయిశ్చరైజర్‌ని ఆవిరి అయ్యేలా చేస్తుంది. దానిని భాష్పీభవనం అని అంటారు. ఫ్యాన్లు మన శరీరాలకు కూలర్ ద్వారా బయట ఉన్న గాలిని మనవైపు మళ్లించి చల్లదనాన్ని ఇస్తాయి. సీలింగ్ ఫ్యాన్ గాలి కదలికలను సృష్టిస్తే ఇది ఎవరి చర్మాలను తాకదు. ఇది కేవలం స్పేస్‌ని వెచ్చగా మారుస్తుంది. కూలింగ్ ఇవ్వదు" అంది.

"నాన్నగారికి ఎప్పుడూ చమట పడుతుంది. ఫ్యాన్ చాలా ఎత్తుగా ఫిక్స్ చేసినందుకు అలా జరుగు తుందనుకుంటాను" అని ఫరా చెప్పింది.

"ఓహ్, నువ్వు ఇన్నోవేటర్ కూడా" తల్లి జవాబు ఇచ్చింది. "మంచి ఎయిర్ ఫ్లో కోసం సీలింగ్ ఫ్యాన్లు గది మధ్యలో ఏర్పాటు చేయాలి. అలాగే కనీసం ఫ్లోర్ నుంచి 7 అడుగుల ఎత్తులో, గోడలకి 18 అంగుళాల దూరంలో ఉండాలి. నువ్వు తక్కువ ఎత్తులో వాటిని వేలాడదీయలేవు. అది నీకు రిస్క్ కూడా" అని చెప్పింది.

"నేను నా టేబుల్ ఫ్యాన్‌ని ఎంతో ఇష్టపడతాను. నేను ఎప్పుడు కావాలంటే అప్పుడు దాన్ని సులభంగా తీసుకెళ్లగలను" ఫరా చెప్పింది గట్టిగా నవ్వుతూ.

నాన్న మధ్యలో కల్పించుకున్నాడు. "ఫరా, పారిశ్రామిక ఫ్యాన్‌ల గురించి నీకేమైనా తెలుసా" అని అడిగాడు.

"పారిశ్రామిక ఫ్యాన్లా?" ఫరా ఆశ్చర్యపోయింది. ఆమెకు వాటి గురించి ఏమీ తెలియదు.

"వాటిని పారిశ్రామిక నిర్మాణాలు అంటే ఫ్యాక్టరీలలో ఉపయోగిస్తారు. అవి కాలుష్య కారకాలను తొలగించి, వాయు కాలుష్యం, పొగ



ఇతర చెడు వాసనలను తొలగించి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టిస్తాయి. వేడిని, తేమను తగ్గించి పారిశ్రామిక ఫ్యాన్లు విలువైన పర్యావరణ లాభాలను కలిగిస్తాయి. అక్కడ ఫ్రీ స్టాండింగ్ ఫ్యాన్లు, వాల్ మరియు ప్యానెల్ మౌంటెడ్ డక్ట్ ఫ్యాన్స్, బ్లోయర్స్ ఉంటాయి. పారిశ్రామిక ఫ్యాన్లు పరిశ్రమలో ఎన్నో రకాలుగా ఉపయోగపడతాయి. కొన్ని నేరుగా యంత్రాలను చల్లబరిచి నడిపిస్తాయి. అవి పరోక్షంగా ఇండస్ట్రియల్ హీట్ ఎక్స్‌చేంజ్‌లతో కూలింగ్ ఇస్తాయి" అని తండ్రి వివరించాడు.

"ఓహ్, ఫ్యాన్ల ఫ్యాన్‌కి ఇవన్నీ తెలియవు" ఫరా ఆశ్చర్యపోతూ చెప్పింది.

"అమ్మ దగ్గర కిచెన్‌లో ఒక ప్రత్యేకమైన ఫ్యాన్ ఉంది కదా" అని ఫరా గుర్తు చేసింది.

"అవును. ఇది ఎగ్జాస్ట్ ఫ్యాన్. ఇది కిచెన్‌లోని వాసనలను, పొగను, తడిని బయటకి పంపిస్తుంది" అని తల్లి జవాబు ఇచ్చింది.

ఇంతలో కరెంట్ పోయింది. "ఓ మై ఫ్యాన్స్" ఫరా అరిచింది.

"ఊస్... ఊస్... విచారపడకండి" అంటూ గాలి బాబాయి సుడులు తిరుగుతూ వచ్చాడు. ఫ్యాన్ల అభిమానిని తాకాడు.

పెద్ద సంఖ్యలో పక్షులు సంతోషంగా రెక్కలు ఆడిస్తూ ఉండడం చూసి ఫరా అందమైన ముఖం నవ్వుతో విప్పారింది. ●

చీకూ
చిత్ర కథ ● దాస్
ఈ రాత్రి చాలా వేడిగా ఉంది. టెర్రస్‌పైన పడుకుందాం.
అవును. చాలా బాగుంటుంది.
టెర్రస్‌పైన పడుకోడానికి వెళ్లారు.
ఉఫ్, మీకూ గురక వల్ల నాకు నిద్ర రావటం లేదు.
ఇలాగే రాత్రంతా గొర్రెలు లెక్కించాలేమో?
రాత్రి మరింత చీకటైపోయింది. డిగ్గీ కుక్క రౌండ్స్ వేస్తూ పాడుతున్నాడు.
నేను గట్టిగా కాపలా కాస్తాను.
అతని పాటకు మీకూ లేచాడు.
ఈ గార్డు నా నిద్ర చెడగొట్టాడు.
ఈ లాజిక్ అర్థం కావట్లేదు. అందరూ మేల్కొని ఉంటే ఈ కుక్క వల్ల ఉపయోగం ఏముంది?
గార్డు కూడా అలసిపోయాడు.
ఇప్పుడు అందరూ మేల్కొన్నారు. ఇక నేను పడుకుంటా.
గోడ పక్కన పడుకున్నాడు.
అలసి పోయాను, ఇక నిద్ర పోవాలి.
పిల్లి వేట కోసం బయల్దేరాడు.
గార్డు నిద్రపోయాడు. ఇదే వేటకు సరైన సమయం.

పిల్లి టెర్రస్ మీదికి ఎక్కాడు.
అక్కడ ఎలుక నిద్రపోతున్నాడు. వెళ్లి పట్టేయాలి.
పిల్లి పట్టుకోగానే మీకూ కేకలేసాడు.
హెల్ప్... హెల్ప్...
అయ్యో, 'మీకూ'ని పట్టుకున్నాడు పిల్లి.
అందరూ లేచారు, నేను పారిపోవాల్సిందే.
పిల్లి దూకేసి, మెట్ల పక్కన పడుకున్న కుక్క దగ్గర పడ్డాడు.
అయ్యో ఏమైంది?
అయ్యో డిగ్గీ కుక్క కాపాడండి.
నువ్వు పరుగెత్తినా పట్టేస్తా. అయ్యో చేతకావట్లేదు!
గార్డు కర్రని పిల్లి మీదికి విసిరాడు.
నిన్ను అస్సలు వదలను.
కర్ర పిల్లి కాలుకు తగలగానే కింద పడ్డాడు.
అయ్యో నా కాలు ఊ... ఊ...
చీకూ మీకూ వైపు పరుగెత్తాడు.
మీకూ, నీకేమి కాలేదు కదా.
అవును. నేను క్షేమంగానే ఉన్నాను. ఇకపై ఎన్నడూ టెర్రస్‌పైన పడుకోవద్దు.

చుక్కలు కలపండి

అంకెల వెంట చుక్కలు కలిపి బొమ్మను పూర్తి చేయండి.



వరుస క్రమం

గ్రిడ్‌లో ఉన్న వరుస క్రమాన్ని గుర్తించండి



జవాబులు చివరి పేజీలో చూడండి.

మ్యాంగో పాప్సికల్

జెబా హెతావ్కర్ (బేక్డ్ ఫేవర్స్)

మీకు కావలసినవి :

- 250గ్రాముల మ్యాంగో ముక్కలు లేదా గుజ్జు.
- 1/4 కప్పు చల్ల నీళ్లు.
- 1/4 కప్పు చక్కెర.



1. సగం చక్కెరను వాడండి. తీపిని బట్టి కలుపుకోండి. దాన్ని మామిడి, చల్ల నీళ్లతో బ్లెండ్ చేయండి.



2. దాన్ని పాప్సికల్ మోల్డ్‌లో పోయండి. వాటికి పాప్సికల్ స్టిక్స్ జత చేసి, ఫ్రీజర్‌లో 6 నుంచి 8 గంటలపాటు పూర్తిగా సెట్ అయ్యేవరకు ఉంచండి.

3. ఇలా అన్‌మోల్డ్ చేయండి.

పత్రికలు చదవండి ➡➡➡ ముందుకు నడవండి

పత్రికలు చదవండి. ముద్రించిన **అందమైన చిత్రాలు,** అవగాహన పెంచే **కథలు** చదవటం ద్వారానే గుర్తుంచుకునే అలవాటు ఏర్పడుతుంది. టీవీ, మొబైల్స్‌లో కదలాడే చిత్రాలు మనసులో నిలబడవు.

టీవీ కార్టూన్లలో స్నేహం, ప్రేమ, వాస్తవికత ఎక్కడ ఉంటాయి.

పత్రికలు ఇష్టమైనప్పుడల్లా చదువుకోవచ్చు. ముద్రించిన చిత్రాలు కత్తిరించి అలంకరించండి. మీరే స్వయంగా అందమైన రంగులు నింపొచ్చు. జోకులు, పజిల్స్ అందరితో పంచుకోండి. అప్ టు డేట్‌గా ఉండండి. టీవీ కేవలం చూడగలుగుతారు.

బస్సులో లేదా రైలులో ఎప్పుడూ పత్రికలే మీకు తోడుగా ఉంటాయి. **పత్రికలే నిజమైన స్నేహితులు.**



పత్రికలు చదవండి, ముందుకు నడవండి.

మమ్మీ కోసం బ్రాస్లెట్

దేవికా మెనన్

స్మార్ట్

ఇలా చేయండి :

మే 9న మాతృ దినోత్సవం జరుపుతారు. బయట గిఫ్టులు కొనటం కంటే దారంతో ఇలా చేయండి.

మీకు కావలసినవి :

వివిధ రంగుల దారాలు, కత్తెర, కార్డ్‌బోర్డ్, గ్లూ, పెన్సిల్.

ఇలా చేయండి :

1. దారం బాగున్నట్లయితే రెండు సింగిల్ కలర్స్ వాడండి. ఒక చివరన రెండు కలిపి ముడి వేయండి.



2. ముడి దగ్గర వస్తువుని పెట్టి దారాలు కలపండి.



3. మూడు దారాలను కలిపి చిత్రంలోలా పెనవేస్తూ ఉండండి.

4. ఇప్పుడు బ్రాస్లెట్ రెడీ అయ్యింది.

5. డెకొరేట్ చేయడానికి, కార్డ్ బోర్డ్ మీద హార్ట్ గీసి కట్ చేయండి.

6. హార్ట్ మీద గ్లూ రాసి, దానికి దారం చుట్టండి.

7. హార్ట్‌ని బ్రాస్లెట్‌కి కట్టండి. ఎక్స్ట్రా దారాన్ని కట్ చేయండి.

మీ ఇంట్లో స్వయంగా తయారుచేసే ప్రయత్నం చేయండి. దాన్ని ఫోటో తీసి
writetochampak@delhipress.in లేదా + 91 8657402248 నెంబర్‌కు పంపించండి.

బొమ్మను పూర్తి చేయండి

ఈ చిత్రంలో కొన్ని భాగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని పూర్తి చేసి, రంగులు నింపండి.



సహాయం

కథ ● ఎస్.వరలక్ష్మి

పురు నక్క ఒక డమ్మీ లాంటి వాడు. ఫారూఖ్ నక్క ఇంట్లో అతడు పనిమనిషిగా పనిచేస్తున్నాడు.

ఒక రోజు ఫారూఖ్ "పురు పురు" అని పిలిచాడు.

పురు పరుగెత్తుకుంటూ వచ్చి "చెప్పండి సార్" అన్నాడు.

ఫారూఖ్ అతనితో "చాలా కాలం తర్వాత మా అబ్బాయి దుబాయి నుంచి ఇంటికి వస్తున్నాడు. అతనికి మేము ఎక్కడ ఉన్నది తెలియదు. దయచేసి నువ్వు ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లి అతన్ని రిసీవ్ చేసుకో. అతని విమానం ఒక గంటలో ఇక్కడికి చేరుకుంటుంది" అని చెప్పాడు.

"అవును" అని జవాబు ఇచ్చాడు.

పురు నవ్వుతూ అతనితో "దయచేసి నాతో రండి. సార్ మిమ్మల్ని రిసీవ్ చేసుకోవడానికి పంపించాడు" అని చెప్పాడు.

ఫ్యాన్నీ విసుక్కున్నాడు. ఆ తర్వాత పురుతో వెళ్లాలని నిర్ణయించుకున్నాడు.

ఇదిలా ఉంటే ఫారూఖ్ తన ఇంట్లో కూర్చొని టీవీ చూస్తున్నప్పుడు అందులో ఒక వార్త ఫ్లాష్ అయ్యింది. పరారీలో ఉన్న ఒక దోషి గురించి ఆ వార్త వచ్చింది. దోషి ఫోటోను కూడా చూపించారు. అతడు గత నాలుగు రోజులుగా కనిపించడం లేదు.

"కానీ అతడు నాకు తెలియదు సార్. నేను అతన్ని ఎలా గుర్తు పట్టాలి?" అని అడిగాడు పురు.

ఫారూఖ్ "అతడు కండ పుష్టి ఉన్న వాడు. ఎప్పుడు అతడు బియనీ అంటే మంకీ క్యాప్ ధరిస్తాడు. అతని పేరు ఫ్యాన్నీ" అని వివరించి చెప్పాడు.

ఇది మనసులో గుర్తు పెట్టుకున్నాడు పురు. ఎయిర్ పోర్టుకు వెళ్లాడు. చుట్టూ చూసాడు. ఇక్కడ అక్కడ చూసిన తర్వాత అతడు తన యజమాని నక్క చెప్పిన లక్షణాలు ఉన్న ఒక వ్యక్తిని గుర్తు పట్టాడు.

పురు అతని దగ్గరికి వెళ్లి "మీరు ఫ్యాన్నీనా" అని అడిగాడు.

ఆ నక్క పురుని వింతగా చూసాడు. బిరబిరలాడుతూ

ఫారూఖ్ భయపడిపోయాడు.

'మై గాడ్ వాళ్లు ఇతన్ని తొందరలోనే పట్టుకోవాలని కోరుకుంటున్నాను. అతడు చూస్తుంటే భయంకరంగా కనిపిస్తున్నాడు' అని అనుకున్నాడు. ఇంతలో అతని ఆలోచనలకు అంతరాయం కలిగిస్తూ ఫోన్ మోగింది.

ఫారూఖ్ కాల్‌కి జవాబు ఇచ్చాడు. "అవును. అంతగా అర్జంట్ ఉంటే నేను వెంటనే వస్తాను" అని చెప్పాడు.

అతడు తర్వాత విసుక్కుంటూ ఆలోచించాడు. 'షిట్ మా అబ్బాయి ఇంటికి వస్తున్నప్పుడే ఇలా నేను అర్జంటు బిజినెస్ పనిమీద వెళ్లాల్సి వస్తుంది. కానీ నేను ఒక గంటలో తిరిగి రాగలను. థ్యాంక్స్. పురు దగ్గర ఇంటిది ఎక్స్‌ట్రా తాళం చెవి ఉంది. అతడు నేను వచ్చేంతవరకు అన్నీ చూసుకుంటాడు. అలాంటి బాధ్యత కలిగిన మనిషిని పెట్టుకున్నందుకు నేను అదృష్టవంతుడిని' అనుకున్నాడు.

అతడు ఇంటి గడప దాటబోతుండగా మళ్లీ ఒకసారి ఆలోచించాడు 'ఏమో చెప్పలేం. ఆ నేరస్తుడు ఇంట్లోకి చొరబడితే నేను ఇంటి కిటికీలు మూసివస్తాను' అనుకున్నాడు.

ఇంట్లో ఉన్న అన్ని కిటికీలను మూసివేసి ఏదో పాట పాడుకుంటూ ఇంట్లో నుంచి బయటపడ్డాడు ఫారూఖ్.

పురు ఫ్యాన్సీతో ఇంటికి వచ్చాడు. ఇంటికి తాళం వేసి ఉండటం చూసాడు. పురు ఆశ్చర్యపోయాడు.

'ఓహ్, సార్ బయటికి వెళ్లినట్టుంది. కానీ వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. నా దగ్గర డూప్లికేట్ తాళం చెవి ఉంది' అనుకున్నాడు.

తర్వాత అతడు తలుపు తీసాడు. ఇద్దరూ లోపలికి వెళ్లారు.

"సార్ మీరు విశ్రాంతి తీసుకోండి. నేను మీ కోసం ఏమైనా తీసుకువస్తాను" అని చెప్పాడు పురు.

పురు వంటగదిలోకి వెళ్లాడు. సాఫ్ట్ డ్రింక్స్ సమోసాలు తెచ్చి ప్రతిదానికి తొందరపడే ఫ్యాన్సీకి ఇచ్చాడు.

పురు ఆలోచించాడు. 'పూర్ గై ఎన్నో రోజుల నుంచి ఉపవాసమున్నట్లు తింటున్నాడు' అనుకున్నాడు.

ఫ్యాన్సీ తిన్నాక పురుని "ఎవరు నువ్వు" అని అడిగాడు.

పురు చిరునవ్వు నవ్వుతూ "నేను మీ నాన్న దగ్గర పని చేస్తున్నాను. విచారపడకండి. నేను తొందరలోనే తిరిగి వస్తాను" అని చెప్పాడు.

ఫ్యాన్సీ అన్యమనస్కంగా తల ఊపాడు.

పురు అతన్ని ఇంట్లో వదిలిపెట్టి బయట ఏదో పని చేయడానికి వెళ్లాడు.

ఫ్యాన్సీ సోఫాలో నుంచి లేచాడు. చుట్టూ చూసాడు. తర్వాత అతడు బెడ్‌రూమ్‌కి వెళ్లాడు. కప్‌బోర్డ్ తెరవడానికి ప్రయత్నించాడు.

ఇంతలో పురు అతని వెనకాల వచ్చి "సార్ మీరు దేనికోసం వెతుకుతున్నారు" అని అడిగాడు.

ఫ్యాన్సీ ఎగిరి గంతేసాడు "ఇర్ర్... నేను... అని అతడు నత్తి నత్తిగా మాట్లాడాడు.

పురు నవ్వాడు. "మీరు మీ బట్టలు మార్చుకోవాలనుకుంటున్నారా?" అని అడిగాడు.

అవునన్నట్లు ఫ్యాన్సీ వెంటనే తల ఊపాడు.

పురు హెచ్చరించాడు "కప్‌బోర్డు తాళం చెవులు

మాట్రెస్ కింద పెట్టి ఉన్నాయి. కానీ నువ్వు ఫ్రెష్ అయ్యాక దుస్తులు కప్‌బోర్డు నుంచి తీసుకుని తర్వాత ఆ తాళం చెవులను తిరిగి మాట్రెస్ కింద పెట్టు. సార్ ఆ విషయంలో చాలా శ్రద్ధ తీసుకుంటారు. అతడు కప్ బోర్డులో ఉన్న విలువైన డబ్బు దొంగలు ఎత్తుకుపోతారని ఎప్పుడు విచారపడుతుంటారు. ఈ కప్‌బోర్డులో అతనికి చెందిన నగలు, డబ్బులు ఉన్నాయి" అని చెప్పాడు.

అతడు ఎంతో గర్వంగా మళ్లీ చెప్పడం మొదలుపెట్టాడు.

"కానీ, ఈ ఇంట్లోకి ఏ దొంగ కూడా రాలేదు. అంత సురక్షితంగా ఉంది. నా తెలివితేటలు, వేగవంతమైన నా ఆలోచనతో నేను ఏ దొంగను లోపలికి రానీయను" అన్నాడు.

ఇలా చెప్పి అతను మాట్రెస్ కింద ఉన్న తాళం చెవులను తీసి ఫ్యాన్నీ చేతిలో పెట్టాడు. తర్వాత తన గదిలోకి వెళ్లిపోయాడు. ఫ్యాన్నీ కప్‌బోర్డ్ వెంటనే తెరిచాడు. అందులో ఉన్నవన్నీ గబగబ ఖాళీ చేసి వాటిని బెడ్ మీద పెట్టాడు.

పురు బెడ్‌రూమ్‌లోకి వచ్చి మళ్లీ "నేను మీకు సహాయం చేయమంటారా సార్, మీకేమైనా దుస్తులు దొరికాయా?" అని అడిగాడు.

ఫ్యాన్నీ పురును చిరాగ్గా చూసాడు. అతడు "నేను... ఈ నగలు డబ్బును ఒక సూట్‌కేసులో పెట్టాలను కుంటున్నాను. అప్పుడు అవి ఎప్పటికీ సురక్షితంగా ఉంటాయి. నీ దగ్గర సూట్‌కేస్ ఉందా?" అన్నాడు.

పురు తల ఊపాడు. ఒక సూట్‌కేసును బెడ్ కింది నుంచి బయటికి లాగాడు. ఫ్యాన్నీకి ఇచ్చాడు. తర్వాత అతని పక్కన నిలబడ్డాడు.

ఫ్యాన్నీ పురుని చూసి "నాకు కొంచెం టీ తెచ్చి పెడతావా?" అని అడిగాడు.

వెంటనే పురు వెళ్లిపోయాడు. ఫ్యాన్నీ ఆ డబ్బులను, నగలను సూట్‌కేసులో పెట్టాడు.

ఇంతలో ఫారూఖ్ ఇంట్లోకి వచ్చాడు. చుట్టూ చూసాడు. ఎవరూ కనిపించకపోవడంతో "పురు, ఎక్కడ ఉన్నావు? ఎక్కడ ఫ్యాన్నీ... ఫ్యాన్నీ" అని పిలిచాడు.

పిలుపు వినిపించగానే ఫ్యాన్నీ గబగబ సర్దుకుని ఫారూఖ్‌ని దాటేసి మెయిన్ డోర్ నుంచి వెళ్లిపోయాడు.

ఫారూఖ్ ఫ్యాన్నీ సూట్‌కేసులో వెళ్లడం గమనించాడు. ముందుగా అతడు సందిగ్ధంలో పడిపోయాడు. తర్వాత అతడు గుర్తు పట్టాడు. టీవీలో పారిపోయిన దొంగ అని చెప్పిన మనిషి అతనే. కానీ ఫారూఖ్ అప్రమత్తమయ్యే లోపుగా ఫ్యాన్నీ పారిపోయాడు.

ఫారూఖ్ గట్టిగా "దొంగ దొంగ" అని అరిచాడు. పురు పరుగెత్తుకుంటూ వచ్చాడు.

"దొంగా, ఏ దొంగ సార్" అన్నాడు అయోమయంగా పురు.

ఫారూఖ్ ఫ్యానీ్న పారిపోయిన దారిని చూపించాడు.

అతడు భయం భయంగా "ఆ దొంగ ఇక్కడ ఏం చేస్తున్నాడు? ఆ సూట్‌కేస్ చూస్తుంటే మనదే అనిపిస్తోంది" అని అడిగాడు ఫారూఖ్.

అప్పుడు పళ్లు ఇకిలిస్తూ పురు "సార్ అతడు దొంగ కాదు. అతన్ని మీరు గుర్తు పట్టలేదా. అతడు మీ అబ్బాయి మీ ఫ్యానీ్న. అతడు ఎక్కడికి వెళ్లాడు?"

ఫారూఖ్ కేకేసాడు "ఏంటి పిచ్చిగా మాట్లాడుతున్నావు పురు?" అన్నాడు.

పురు అంతా వివరించాడు. "సార్ మీరు ఎయిర్‌పోర్ట్‌కి వెళ్లి ఒక వ్యక్తిని తీసుకు రమ్మని చెప్పారు కదా. నేను అతన్ని కలిసి ఇక్కడికి తీసుకుని వచ్చాను. మేము వచ్చేసరికి మీరు ఇంట్లో లేరు. నేను అతనికి సౌకర్యాలన్నీ అందించాను. నేను అతడు రిఫ్రెష్ కావడానికి కప్‌బోర్డు లోని దుస్తులు తీసుకోమని చెప్పాను. అతడు దుస్తులు ఎందుకు మార్చుకోలేదో నాకు తెలియదు" అని చెప్పాడు.

ఫారూఖ్ ఒక్కసారిగా భయంతో బిక్కచచ్చిపోయాడు. అతడు అడగడానికి కూడా ధైర్యం చేయలేకపోతున్నాడు. అయినా అడిగాడు.

"కప్‌బోర్డ్? నువ్వు అతన్ని బెడ్‌రూమ్‌లోకి అయితే తీసుకు వెళ్లలేదు కదా?" కలవర పడుతూ అడిగాడు.

పురు సంతోషంగా "ఎందుకు తీసుకెళ్లను సార్. ఎంతైనా అతడు మీ అబ్బాయి" అన్నాడు.

పురు ఇంకా గర్వంగా చెప్పుకుంటూ పోయాడు. "నేను తాళం చెవులు ఎక్కడ పెట్టారన్న విషయం చెప్పడమే కాదు, కప్ బోర్డు తెరిచాను. డ్రాయర్లు తీసి పెట్టాను. అలాగే అతనికి మీ డబ్బులు, నగలు సురక్షితంగా ఉంచడానికి, ఒక సూట్ కేసు కూడా ఇచ్చాను. ఇంట్లో నుంచి అతడు వెళ్లిపోతున్నప్పుడు అతని చేతిలో ఉన్న సూట్ కేసు అదే అనుకుంటాను. కానీ అతడు ఎక్కడికి వెళ్లాడు?" అమాయకంగా అన్నాడు పురు.

"యూ ఫూల్. అంటే మొత్తం డబ్బులు, నగలు?" అని అరిచాడు ఫారూఖ్.

"అవును నేను అన్నీ ఆ సూట్‌కేసులో పెట్టుకోవడానికి సహకరించాను. అయితే అతడు నిరుత్సాహంగా ఉన్నట్లు నాకు అనిపించింది. ఎందుకంటే నేను వంటగదిలో ఉన్న వెండి సామాన్లు ఇవ్వడం మరచిపోయాను" అని జవాబు ఇచ్చాడు పురు.

అప్పటికే ఫారూఖ్ మూర్ఛపోయాడు.

పురు వెంటనే ఒక గ్లాసు మంచినీళ్లు తీసుకు వచ్చి అతని ముఖంపై చల్లాడు.

తనలో తానే 'చాలాకాలం తర్వాత తన కొడుకును చూసినందుకు సార్ బహుశా షాక్ తిన్నట్లుంది' అనుకున్నాడు పురు. ●

తాతగారు – అంతర్జాతీయ నర్సుల దినోత్సవం

కథ ● వివేక్ చక్రవర్తి


మీరు ఫ్లోరెన్స్ నైటింగేల్ గురించి విన్నారా?
ఫ్లోరెన్స్ నైటింగేల్ ఒక నర్సు కదా తాతగారూ?
అవును. ఆమె ఒక నర్సు. క్రైమియన్ వార్‌లో గాయపడిన సైనికుల కోసం గొప్ప సేవలు చేసారు. అందుకే ఆమెను 'లేడీ విత్ ది ల్యాంప్' అని పిలిచేవారు.
మే 12న 'అంతర్జాతీయ నర్సుల దినోత్సవం' జరుపుతారు. ఆరోగ్య రంగంలో ఆధునిక నర్సింగ్ సేవలు ప్రారంభించిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా నర్సుల సేవలను గుర్తించేందుకు దీన్ని నిర్వ హిస్తారు. ప్రపంచ వ్యాప్తంగా నర్సులను సత్కరించి, ఫ్లోరెన్స్ నైటింగేల్స్‌కు శ్రద్ధాంజలి అర్పిస్తారు.
వావ్, ఒక నర్సు పాత్ర ఎంత గొప్పదో అర్థమైంది.
కానీ నేను ఆటలో ఫ్లోరెన్స్ నైటింగేల్ లాంటి నర్సుగా నటిస్తే ఏం బాగుంటుంది?
ఫ్లోరెన్స్ నైటింగేల్ లాంటి నర్సు కాదు, నువ్వే ఫ్లోరెన్స్ నైటింగేల్ పాత్ర పోషించాలి. ఈ డ్రామా ఆమె పేరు మీదనే ఉంటుంది.
ఓహో, నువ్వు ఈ విషయం ముందే చెప్తే ఈ వాదన ఉండేది కాదు.
నేను చెప్పాలని ప్రయత్నించాను, కానీ నువ్వు వినలేదు.
SONAL
రాహుల్ చెప్పగానే, రియా సరేనంది, తాతయ్య నవ్వేసాడు.

సమ్మర్ మానియా



మీకు కావలసినవి : బ్లాంక్ షీట్, పెన్ను, డైస్, గేమ్ పీసెస్.

ఆడే వాళ్లు : ఇద్దరు లేదా ఎక్కువ మంది.

ఎలా ఆడాలి :

1. మొదటి వ్యక్తి డైస్ వేసి, నెంబర్ ప్రకారం గేమ్ పీస్ ముందుకు జరపాలి.
2. సమ్మర్ ఎలిమెంట్ ఉన్న బ్లాక్‌లోకి వెళ్తే చాలా పాయింట్లు వస్తాయి. 'స్కోర్ కార్డు'ని చూడండి.
3. ఎక్కువ పాయింట్లు లేదా ముందుగా ముగింపుకి చేరిన వ్యక్తి గెలిచినట్లు ప్రకటించాలి.

స్కోర్ కార్డ్

2 ఫోటోస్

1 పాయింట్

5 పాయింట్స్

3 పాయింట్స్

10 పాయింట్స్

రంగుల ఆకృతులు

ప్యాటర్న్‌కి తగిన రంగులతో ఆకృతులను నింపండి.



జవాబులు చివరి పేజీలో చూడండి.

తేడాలు గుర్తించండి

ఈ చిత్రంలో 10 తేడాలు ఉన్నాయి. వాటిని గుర్తించండి.

మన, వాటి తేడా

జెయింట్ రివర్ ఒట్టర్స్ (నీటి కుక్కలు) ఉత్తర -మధ్య-దక్షిణ అమెరికా నదీ తీర ప్రాంతాల్లో ఉంటాయి. బట్టర్స్ జాతిలో ఇవి పెద్ద సమూహం. దాదాపు 6 అడుగుల పొడవు పెరుగుతాయి.

మనుషుల్లాగే ఇవి సామూహిక జీవులు. గుంపులుగా జీవిస్తాయి. ప్రతి సమూహాన్ని ఫ్యామిలీ లేదా బేవీ అంటారు. ఇందులో 3-20 జీవులుంటాయి. ఇవి సంభాషణ ఎక్కువగా చేసుకుంటాయి. వీటి గ్రూపు పెద్దగా ఉండటం వల్ల సంభాషణ కోసం చాలా పద జాలాన్ని సృష్టిస్తున్నాయని సైంటిస్టులు గుర్తించారు.

జెయింట్ రివర్ ఒట్టర్స్ ప్రమాదంలో ఇతర ఫ్యామిలీని హెచ్చరించటానికి విజిల్స్ ఊదుతాయి. గ్రూపులో ఇతర సభ్యులను, పిల్లల్ని పిలిచేందుకు 'హాహ' శబ్దాన్ని చేస్తుంటాయి.

వేరే గ్రూపు ఒట్టర్స్ కనిపిస్తే పాట పాడేందుకు వీటికి ప్రత్యేకమైన గుర్తింపు గీతం ఉంటుంది.

యుక్త వయసు జెయింట్ రివర్ ఒట్టర్స్ కూడా 11 రకాల విచిత్ర శబ్దాలను చేయగలవు. తమవైపు దృష్టి మళ్లించుకునేలా ఇతర యుక్త ఒట్టర్స్ కోసం వింత శబ్దం చేయగలవు. ఇవి గ్రూప్ యాక్టివిటీలో ఉన్నప్పుడు కూతలు, రాగాలను తీస్తుంటాయి.

ఒట్టర్‌కి క్షీరదాల్లో అన్నింటికంటే మందమైన బొచ్చు ఉంటుంది. దానికి ఒక్క చదరపు అంగుళంలో మిలియన్ వెంట్రుకలు ఉంటాయి.

ప్రశాంత మహారాణి

కథ ● మల్లికా సుకుమార్

ఒకప్పుడు పులి రాణి ఉండేది. ఆమె పేరు నూర్. ఆమెకు కోపం ఎక్కువ, గర్వం కూడా ఎక్కువే. ఆమె అడవిలోని జంతువులను అనవసరంగా గుర్రుమనేది భయపెట్టేది.

ఆమెకు దగ్గరి సహాయకుడు ప్రధానమంత్రి జోజో ఏనుగు ఎంతో తెలివైన వాడు. అతడు "రాణిగారూ, మీరు మీ ప్రజలను అలా భయపెట్టకూడదు. మీరు మహారాణి. వారిని రక్షించాలి" అని చెప్పాడు.

ఇది విని నూర్ పులి రాణి గర్జించింది "ఎందుకు? వాళ్లు నా ప్రజలు. నేను మహారాణిని. వాళ్లు నా మాట వినాలి. నా కోరికలను వాళ్లు తీర్చాలి" అని చెప్పింది.

జోజో ఏనుగు మౌనం వహించాడు. అతడు నూర్ పులి రాణితో తర్వాత మాట్లాడటం మంచిదని అనుకున్నాడు.

ఒక రోజు నూర్ పులి రాణి జోజో ఏనుగు ఒక సరస్సులో స్నానం చేస్తున్నారు. అప్పుడు జోజో ఏనుగు నూర్ పులి రాణిని "మీకు నేను ఒక కథ చెప్పనా?" అని అడిగాడు.

నూర్ పులి రాణికి కథలంటే చాలా ఇష్టం. అందుకే ఆమె "తప్పకుండా" అంది.

జోజో ఏనుగు చెప్పడం మొదలుపెట్టాడు.

ఒక రోజు బింగో సింహం అడవిలో తిరుగుతున్నప్పుడు ఒక ఎలుకను పట్టుకున్నాడు. అప్పుడు అతడు ఎలుకతో "నిన్ను నేను తినేస్తాను" అని చెప్పాడు.

గజగజ వణికిపోతున్న మూసీ ఎలుక "దయచేసి నన్ను తినకండి. నేను ఏదో ఒక రోజు మీ రుణం తీర్చుకుంటాను" అన్నాడు.

దానికి బింగో సింహం నవ్వాడు. "ఇంత చిన్న ప్రాణివి. నువ్వు ఎలా రుణం తీర్చుకుంటావు నాకు? ఏమైతేనేం నువ్వు నన్ను బతిమిలాడావు. నేను నీకు స్వేచ్ఛ ఇస్తున్నాను. మరోసారి జాగ్రత్తగా ఉండు" అని చెప్పాడు.

మూసీ ఎలుక సింహానికి కృతజ్ఞత చెప్పి ఇంటివైపు పరుగెత్తుకుంటూ వెళ్లాడు.

కొన్ని రోజుల తర్వాత ఒక రోజు మూసీ, బింగో సింహం అరుపులు విన్నాడు. "నేను వేటగాడి వలలో

పడ్డాను. నన్ను రక్షించండి" అని అతనికి వినిపించింది.

వెంటనే మూసీ ఎలుక తన కలుగులో నుంచి బయటకు వచ్చాడు. తాను ఇచ్చిన మాట గుర్తు తెచ్చుకున్నాడు. బింగో సింహంపై ఉన్న వలను చుట్టూరా కొరకడం మొదలుపెట్టాడు. వలకు ఒక పెద్ద రంధ్రం చేసి బింగో సింహం తప్పించుకునేలా ఏర్పాటు చేసాడు.

బింగో సింహం వల నుంచి బయటికి రాగానే మూసీ ఎలుక పరుగెత్తాడు. అప్పుడు బింగో "పరుగెత్తకు. నేను నీకు హాని చేయను" అన్నాడు.

కానీ మూసీ ఎలుక "దానికి గ్యారంటీ ఏముంది? నేను నా జీవితాన్ని విలువైనదిగా భావిస్తాను. నేను మీ రుణం తీర్చుకున్నాను. ఇప్పుడు చిన్న ప్రాణులు కూడా ఎంతో ఉపయోగకరమైనవని మీకు తెలిసిపోయింది.

వేటగాళ్లు రాకముందే మీరు ఇంటికి వెళ్లండి" అని చెప్పాడు.

బింగోకు చాలా కోపం వచ్చింది. చిరాకు వచ్చేసింది. అతడు మూసీ ఎలుక ముందే గర్జించాడు. "ఏమను కుంటున్నావు నువ్వు, ఇంత చిన్న దానివి?" అన్నాడు.

సరిగ్గా ఆ సమయంలో వారికి టైర్ల శబ్దం వినిపించింది. బింగో కోపంతో ఊగిపోతున్నాడు. అతడు సరిగ్గా ఆలోచించలేకపోయాడు. తనను కాపాడుకోవడానికి పరుగెత్తాడు. కోపంతో తొందరపాటులో అతడు అక్కడి నుంచి దూరంగా పరుగెత్తకుండా సరిగ్గా వేటగాళ్ల వ్యాన్ వైపుగా పరుగెత్తాడు.

తమ జీపు వైపు కోపంగా పరుగెత్తుతు వస్తున్న సింహం చూసి వేటగాళ్లు భయపడిపోయారు. వాళ్లు వెంటనే ఒక మలుపు తీసుకుని అడవి నుంచి దూరంగా వెళ్లిపోయారు.

బింగో షాక్ తిన్నాడు. ఆశ్చర్యపోయాడు. తాను ప్రమాదం నుంచి తప్పించుకోకుండా నేరుగా దానివైపే ఎందుకు వెళ్లినట్లు అని ఆలోచించాడు.

మూసీ ఎలుక ఈ మొత్తం డ్రామా చూసాడు. కలుగులో నుంచి బయటికి వచ్చి సింహం ముందు కూర్చున్నాడు. అతడు ఎంతో వినయంగా బింగోకు సలహా ఇచ్చాడు. "మీరు అదృష్టవంతులు. వారు పారిపోయారు. మీరు డాక్టర్ బబుల్స్ ఎలుగుబంటి దగ్గర బ్లడ్‌ప్రెషర్ చెక్ చేయించుకోవడం మంచిది" అని చెప్పాడు.

అతడు గొంతు పెంచి బింగోవైపు చూస్తూ "ఏం చేస్తున్నావు నువ్వు. తప్పించుకోవడానికి దూరంగా వెళ్లడానికి బదులు నువ్వు నేరుగా వాళ్లవైపే వెళ్లావు. కోపంగా, విసుగ్గా ఉన్నప్పుడు నువ్వు సరిగ్గా ఆలోచించవు" అన్నాడు.

బింగో మళ్లీ గర్జించాడు "ఎవరా డాక్టర్ బబుల్ ఎలుగుబంటి? ఏమిటి ఈ బ్లడ్ ప్రెషర్?" అని అడిగాడు.

మూసీ ఎలుక "డాక్టర్ బబుల్స్ ఎలుగుబంటి

చాలా దయ గల, మృదువుగా మాట్లాడే డాక్టర్. నేను నిన్ను ఆయన దగ్గరికి తీసుకువెళతాను. చిన్నా పెద్ద జంతువులన్నీ, పక్షులన్నీ తమ సమస్యల పరిష్కారం కోసం ఆయన దగ్గరికి వెళుతుంటాయి. అతడు మీ ప్రశ్నకు బ్లడ్ ప్రెషర్‌కి సమాధానం చెబుతాడు. నన్ను ఇబ్బంది పెట్టవద్దు" అన్నాడు.

బింగో సింహం "ఒకే అతన్ని కలుద్దాం" అని చెప్పాడు.

"పదండి" అని అంది మూసీ.

వాళ్లు డాక్టర్ బబుల్స్ ఎలుగుబంటి క్లినిక్‌కి వెళ్లారు. కొంతమంది పేషెంట్లు ఇదివరకే వచ్చి ఎదురు చూస్తున్నారు. బాంకీ రామచిలుక తన గాయపడిన ముక్కుతో, స్వీటీ కుందేలు కాలికి గాయంతో, అనారోగ్యంతో గ్రింపీ పంది, రెక్కల పెనవేసుకుని రీనీ పిట్ట అక్కడ ఉన్నారు.

మూసీ ఎలుక బింగోతో "మన వంతూ వచ్చేంత వరకు ఎదురుచూద్దాం. నన్ను తినే ఆలోచన ఏమాత్రం చేయొద్దు. అవసరమైతే డాక్టర్ ఇంజక్షన్ కూడా ఇస్తాడు. నేను నిన్ను ఇక్కడికి తీసుకువచ్చినందుకు కృతజ్ఞతతో ఉండండి" అని చెప్పాడు.

బింగో మూసీ ఎలుకవైపు గుర్రుగా చూసాడు. అసహనంతో రగిలిపోతున్నా, మౌనం వహించాడు. క్లినిక్ బయట ఒక ఫుడ్ కార్నర్ ఉంది. దాంతో బింగో తన దగ్గర ఉన్న కొన్ని డబ్బులతో ఒక వెజిటబుల్ ప్లాటర్ తిన్నాడు.

తర్వాత క్లినిక్‌లోకి వచ్చాడు. తాను తిన్న ఆహారం లాంటిదే మూసీ ఎలుకకు ఇచ్చాడు.

మూసీ ఎలుక "మీ జాలి గుణానికి థాంక్స్. మీరు ఏదో ఒకటి మంచిదే తిన్నారు. లేకపోతే మీరు మన మంచి డాక్టర్‌ని కూడా తినేసే వారు" అన్నాడు.

బింగో గద్దిస్తూ "నేను అలాంటి చెడ్డ జంతువుని కాదు" అని చెప్పాడు.

మూసీ ఎలుక "అస్సలు కాదు. ఎప్పుడు ఆకలితో ఉంటావు" అన్నాడు.

ఇంతలో వారి వంతు వచ్చింది.

బింగో లోపలికి వెళ్లి డాక్టర్ బబుల్స్ ఎలుగుబంటి దగ్గర కూర్చున్నాడు. డాక్టర్ బబుల్స్ ఒకసారి బింగోను తదేకంగా చూసాడు. తర్వాత తన బ్లడ్‌ప్రెషర్ మానిటర్ తీసుకున్నాడు. చెక్ చేసాడు. తర్వాత బింగోతో. "నీకు హై బ్లడ్ ప్రెషర్ ఉంది. నువ్వు నీ ప్రవర్తన మార్చుకోవడానికి ప్రయత్నం చెయ్. ఒక ఐదు రోజుల తర్వాత రెండో చెకప్ కోసం రా. ఒకవేళ ఇలాగే కొనసాగితే నేను నీకు కొన్ని మాత్రలు ఇవ్వవలసి ఉంటుంది" అని చెప్పాడు.

బింగో భయపడ్డాడు. డాక్టర్ బబుల్స్ కూర్చుని అతనితో "మంచిది. మీలో ఉన్న ఇంత కోపం, ఉద్రిక్తతతో మీరు ఏం ఆశించారు? వినండి. మీరు మీ అడవిలోని ప్రజలకు రాజు కావచ్చు. కానీ మీరు వారిపై అరుస్తూ కోపంగా ప్రవర్తించాలని కాదు. అరుస్తూ లేదా విసుక్కుంటూ తిరిగే వారిని పరిపక్వత లేని వారిగా చూస్తారు. మీరు కూల్‌గా ఉండటం నేర్చుకుంటే మంచిది. ప్రశాంతంగా ఉండటమంటే నిశ్శబ్దంగా ఉండమని కాదు. అడవిలోని ఇతర జంతువులు, పక్షులపై అవగాహన కలిగి ఉండటం. నగరాల్లో నివసించే మనుషులలో చాలా మందికి బీపీ టాబ్లెట్లు అవసరం. మనం ప్రశాంతంగా ఉండటం నేర్చుకోపోతే మనకు కూడా ఇవి అవసరం" అన్నాడు.

డాక్టర్ బబుల్స్ ఎలుగుబంటి "అతడు చాలా తెలివైన ఎలుక. మీరు మంచి స్నేహితులుగా ఉండాలి" అని చెప్పాడు.

మూసీ ఎలుక బింగో ముందు కనురెప్పలు టపటప లాడించింది.

బింగో ప్రశాంతంగా డాక్టర్ బబుల్స్ ఎలుగుబంటితో "మీరు చెప్పింది నిజమే. మేము మంచి స్నేహితులం. డాక్టర్ నేను ఇప్పటి నుంచి ప్రశాంతంగా ఉంటాను" అని చెప్పి మూసీ ఎలుకవైపు తిరిగాడు. అతనితో "నువ్వు ఇప్పుడు నాపై ఎక్కి అడవిలో షికారు చేయవచ్చు" అన్నాడు.

మూసీ ఎలుక సంతోషంగా "అది ప్రశాంతత అంటే. ధన్యవాదాలు బింగో" అని చెప్పాడు.

నూర్ పులిరాణి ఈ కథంతా ఓపికగా విన్న తర్వాత ఆమె కొద్దిసేపు ఆలోచించింది. తర్వాత జోజో ఏనుగుతో "ఓకే, నేను కూడా. ప్రశాంత మహారాణిగా ఈ రోజు నుంచి నడుచుకుంటాను" అంది.

జోజో ఏనుగు నూర్ పులి రాణి స్నానం పూర్తి చేయడానికి తన తొండం నిండా నీళ్లు నింపి ఆమెపై కుమ్మరించి నవ్వేసాడు.

నూర్ పులి రాణి తనంతట తానుగా కోపిష్టి మహారాణి నుంచి 'ప్రశాంత మహారాణి'గా మారిపోయింది. ●

"బ్లడ్ ప్రెషర్ అంటే ఏమిటి? అది ఎలా పెరుగుతుంది?" అని అడిగాడు బింగో.

డాక్టర్ బబుల్స్ ఎలుగుబంటి "బ్లడ్‌ప్రెషర్ అనేది రక్త నాళాల నుంచి రక్తాన్ని ప్రసరింపచేయడానికి గుండె ఎంత కష్టపడుతుందో చెప్పే కొలత" అని వివరించాడు.

బింగో తల ఊపాడు. డాక్టర్ బింగో ఇంకా ఇలా చెప్పాడు.

"మీరు కోపంగా ఉన్నప్పుడు లేదా ఒత్తిడికి గురైనప్పుడు గుండె సాధారణ స్థాయి కంటే ఎక్కువ కష్టపడాల్సి వస్తుంది. దీంతో మీ బ్లడ్‌ప్రెషర్ పెరుగుతుంది. ఇది మీ శరీరాన్ని మాత్రమే కాదు, మీ మనసుని కూడా ప్రభావితం చేస్తుంది. మూసీ ఎలుక నాకు మీరు వేటగాళ్ల వ్యాన్‌వైపు వెళుతున్నారని ఇప్పుడు చెప్పాడు"

బింగో మూసీ ఎలుకవైపు చూస్తూ డాక్టర్ బబుల్స్ ఎలుగుబంటితో "ఈ చిన్న ఎలుకపై నాకు కోపం వచ్చింది" అన్నాడు.

DIYA SENGUPTA

దాగి ఉన్న వస్తువులను వెతకండి

మే 12న అంతర్జాతీయ నర్సుల దినోత్సవం. చిత్రాన్ని చూసి హాస్పిటల్‌లో ఉండే 11 వస్తువులను గుర్తించండి.

జవాబులు చివరి పేజీలో చూడండి.

చిన్నారి కలంతో



అరాభి విభాస్, 8 సంవత్సరాలు,
కోయంబత్తూర్.

లైట్ ఇన్‌సైడ్

ఇంటి నుంచి బయటికెళ్తాను. వెలుగు కనిపిస్తోంది. చుట్టూ తిరిగాను. వెలుగు నన్ను చూడమంది. సరైన రీతిలో ఉండాలంది. ఎక్కడైనా వెళ్లు కానీ గుర్తుంచుకో. తప్పిపోతేగనక లోపలి వెలుగును నమ్మాలి! నక్షత్రంలా మెరవాలి. నువ్వెవరో గుర్తించు! ఇది ఒక కలనా? ఇంటికి వెళ్లి చూడు. కల కాదు. లోపల ఉన్న వెలుగు. నువ్వు గొప్పగా మెరుస్తున్నావు.

గీతా కౌర్, 11 సంవత్సరాలు,
న్యూఢిల్లీ.

అనికా, 9 సంవత్సరాలు,
హర్యాణా.

టిక్ టాక్ - టిక్ టాక్

టిక్‌టాక్, టిక్ టాక్ రోజంతా గడియారం చుట్టే కాలం ఎందుకు పరుగెడుతోంది? ఫ్రెండ్స్‌తో మాట్లాడేటప్పుడే ఇలా! టిక్‌టాక్, టిక్ - టాక్, రోజంతా గడియారం చుట్టే! కాలం చేజారిపోతోంది. దాన్ని లాక్‌తో ఆపాలని ఉంది. టిక్ టాక్, టిక్ టాక్. రోజంతా గడియారం చుట్టే! కాలం మనకు గుర్తు చేయిస్తూ ఉంటుంది. పనులు, ఆటలకు వేర్వేరు సమయం. అందుకే ఫ్రెండ్స్ కాలాన్ని గుర్తించండి. ఇది సరదా పద్యం కాదు, తిరుగుతూ, ఎగురుతూ కాలం వ్యర్థం చేయొద్దు. అప్పుడే మీరు మెరుస్తారు!

పొర్వీజైన్, 11 సంవత్సరాలు,
రాజస్థాన్.

తిశ్యా మిట్టల్, 6 సంవత్సరాలు,
న్యూఢిల్లీ.

జీవిత చక్రం

యూకలిప్టస్ చెట్టు నుంచి చిలుకలు గమనిస్తున్నాయి. మామిడి చెట్టు బాగా పెరిగింది. పండ్లు, పూలు కనిపిస్తున్నాయి. జీవితచక్రంలో అవన్నీ భాగం. బంగారం కంటే విలువైనవి అద్భుతాలు అనేకం. ఉరుములు, మెరుపులు ప్రకృతిలో కనిపించే రహస్యాలు. వాటిని సరిగ్గా గమనించాలి. ఇదంతా ప్రకృతి మధ్య జీవితం ప్రకృతి నుంచే జీవితం. ప్రతి ఆకులో ఒక కథ ప్రతి పక్షికి స్థానం ఉంది. మీలోని అద్భుతాలు గమనించుకోండి. ప్రతి చెట్టు కొమ్మలతో హాయిగా పలకరిస్తుంది. ఆడటానికి రమ్మంటుంది. అందులోని అద్భుతాన్ని చూడండి. ఇందుకోసం పరిశీలన, ప్రశాంతత కావాలి. ఇప్పుడే పదండి! జీవిత చక్రాన్ని చూడండి.

అనుషా శుక్లా, 11 సంవత్సరాలు,
జబల్‌పూర్.

గ్రీష్మాడి. వశిష్ట్, 9 సంవత్సరాలు, బెంగళూరు.

పుష్పాలు

అందమైన ఆకృతుల పూలు తోటల వెంట కనిపిస్తున్నాయి. ఊహించనంత సుగంధం గాలితో నాట్యమాడుతున్నాయి. అవిగో తుమ్మెదలు, సీతాకోక చిలుకలు వాటిని చూస్తే ఎంతో ఆనందం. సాయంత్రం కాగానే అవన్నీ ప్రశాంతంగా కూర్చుంటాయి. వాటిని అలా నిద్రపోనివ్వాలి. మళ్లీ సూర్యోదయం కోసం చూడాలి.

ఆర్.సహానా, 11 సంవత్సరాలు,
చెన్నై.

సిమ్రాన్ చౌబే, 11 సంవత్సరాలు,
ముంబై.

గాలిపటాన్ని పంపించిన మన రీడర్ : శషా తేజాస్ రాణే, 8 సంవత్సరాలు, ముంబై.

మీరు రాసిన కథలు, పొడుపు కథలు, జోకులు మీ పేరు, వయసు, అడ్రసు, ఫోన్ నెంబరుతో మాకు పంపించండి :

'చంపక్', ఢిల్లీ ప్రెస్, ఎ-4, శ్రీరాం ఇండస్ట్రియల్ ఎస్టేట్, వడాలా, ముంబై-400031

writetochampak@delhipress.in SMS: 8657402248

www.facebook.com/ChampakMagazine

http://www.youtube.com/ChampakSciQ

మేము మీ సామగ్రిని తిరిగి పంపించలేము. కనుక మాకు పంపిన సామగ్రి కాపీని మీ దగ్గర కూడా పెట్టుకోండి.

జవాబుల పేజీ :

పేజీ 9 : దారి చూపండి :



పేజీ 27 : వరుస క్రమం :

పేజీ 41 : రంగుల ఆకృతులు :



పేజీ 47 : దాగి ఉన్న వస్తువులను వెతకండి :

పేజీ 19 : పదాలు వెతకండి :

E	**I**	**C**	**E**	**C**	**R**	**E**	**A**	**M**	J	K
F	G	H	**B**	F	**F**	U	L	U	H	C
Y	M	M	**A**	M	D	**U**	A	T	E	L
A	Z	X	**L**	C	V	B	**N**	N	M	P
D	Q	W	**L**	T	**H**	**O**	**T**	U	**S**	R
I	G	J	L	E	**I**	**G**	R	O	**U**	B
L	**H**	**E**	**A**	**T**	K	**N**	I	P	**M**	A
O	T	Y	**A**	I	O	**A**	T	L	**M**	R
H	Q	**C**	S	W	E	**M**	M	K	**E**	V
G	**A**	F	G	T	H	B	N	N	**R**	M
V	**U**	**M**	**B**	**R**	**E**	**L**	**L**	**A**	V	S

పేజీ 20 : లాజిక్ - మ్యాజిక్ :

డినోకి - 5 ఏళ్లు జోజో-6 ఏళ్లు, కికీ - 10 ఏళ్లు, టాలీ - 9 ఏళ్లు, టినోకి -8 ఏళ్లు.

టినో - రౌండ్, రాబీ - షట్కోణం, హ్యాటీ - చతుర్భుజం,
టిగ్లో - త్రిభుజాన్ని ఎంచుకున్నారు.

WE SPEAK IN 30 DIFFERENT CONSUMER VOICES.

BECAUSE EVERY BRAND IS UNIQUE.

With virtually every age group, income segment and language covering 30 million Indians, we are the most diverse magazine group in India. So next time you want to address anyone in India, you are better off speaking to the **Delhi Press** Group today.

DELHI PRESS

To subscribe to our magazines Call/SMS/WhatsApp: 08588843408,
E-mail: subscription@delhipress.in, You can also subscribe online at www.delhipress.in/subscribe

PARLE
Fab!
JAM-IN
With Mixed Fruit Jam
With Strawberry Jam
With Black Currant Jam
BISCUITS